నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
బుధవారం | అక్టోబర్ 16, 2024 | www.navatelangana.com

ఆద్య సాగుతో అధిక దిగుబడులు

నవతెలంగాణ- నకిరేకల్

ఆద్య పత్తి విత్తనాల సాగుతో రైతులు అధిక దిగుబడులు పొందవచ్చు అని టిఎస్ఎల్ చౌగోని నాగయ్య, కెవికె యంగ్ ప్రొఫెషనలిస్ట్ సాయి ప్రియ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఒగోడు శివారులోని దండంపల్లి జానయ్య పత్తి పంట పొలంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యా పత్తి వంగడం అనేక చీడపీడలను తట్టుకొనే శక్తి కలిగి ఉంటుందన్నారు. ఈ రకం పత్తి సాగు చేయడం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చన్నారు. ఆద్య పత్తి గులాబీ రంగు పురుగు ఉధృతి నుంచి తప్పించుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఒగోడు ,పాలెం, నడిగూడెం రైతులు పాల్గొన్నారు.

నేడు రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత కంటి పరీక్షలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

టాప్రా సౌజన్యంతో వనస్థలిపురంలోని మ్యాక్సీవిజన్ శ్రీ మహాలక్ష్మి కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ భవన్‌లో ఉచిత కంటి పరీక్షలు చేస్తున్నట్లు టప్రా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నూకల జగదీష్ చంద్ర, పందిరి శ్యాంసుందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులకు హెల్త్ కార్డ్ పై ఉచిత కంటి పరీక్షలు ఆపరేషన్లు చేస్తారని పేర్కొన్నారు. ఆపరేషన్‌కు ఎంపిక చేయబడిన వారిని నల్లగొండ నుండి హైదరాబాద్ కు ఆస్పత్రి యాజమాన్యం వారే వారి వాహనంలో ఉచితంగా తీసుకెళ్లి ఆపరేషన్ అయిన తర్వాత తిరిగి నల్లగొండకు చేరుస్తారని పేర్కొన్నారు. విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయ మిత్రులందరు హాజరై ఉచితంగా కంటి పరీక్షలు చేసుకోవాలని కోరారు.

ధరల పెరుగుదలకు నిరసనగా..
17 నుంచి నిరసన కార్యక్రమాలు

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 17 నుంచి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయి ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతూ సామాన్య ప్రజలపై మోయలేని భారం మోపుతుందని ఆరోపించారు. ఒకపక్క నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదల మరోపక్క ప్రజలపై పన్నులు వేస్తూ పేద ప్రజలపై మోయలేని ఆర్థిక భారం మోపుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా, రైతన్న, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని వాటిని నివసిస్తూ పట్టణ, మండల,జిల్లా కేంద్రాలలో నిరసనలు తెలపనున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ప్రజలకు విద్యా వైద్యం అందుబాటు లేకుండా పోయిందని, రోజు రోజుకు నిరుద్యోగం పెరుగుతుందని, అవినీతికి అంతం లేకుండా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే పాలన సాగిస్తున్నట్లు ఉందన్నారు. ఒకరిపై మరొకరు ఆరోపణ చేసుకొని కాలయాపన చేసుకుంటున్నారని రాజకీయ విలువలు పూర్తిగా దిగజారిపోయాయని విమర్శించారు. పార్టీ ఫిరాయింపులకు ప్రోత్సహిస్తూ ప్రజలను పట్టించుకోవడంలేదని వాటిని నిరసిస్తూ ప్రజా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. త్వరలో మిర్యాలగూడలో జరగబోయే సిపిఎం పార్టీ జిల్లా మహాసభల సందర్భంగా ఈనెల 21న ఆహ్వాన సంఘం సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,నూకల జగదీష్ చంద్ర, రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భావండ్ల పాండు, వినోద్ నాయక్, శశిధర్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, అయూబ్, రేమిడల పరుశురాములు, ఎండి అంజాద్, వరలక్ష్మి, తిరుపతి రామ్మూర్తి,పగిదోజు రామ్మూర్తి, పాపా నాయక్, దయానంద, కోటిరెడ్డి, దేశిరం నాయక్,రామారావు, నాగేశ్వర్ నాయక్ పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

నవతెలంగాణ -త్రిపురారం

ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కత్తి లింగారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని కంపసాగర్‌లో సీపీఐ(ఎం) 18వ శాఖ మహాసభ కొప్పు వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జెండా ఆవిష్కరించారు. అనంతరం సభలో ఆయన మాట్లాడుతూ రైతులకు రెండు లక్షల రుణమాఫీ అందరికీ కాలేదని ,ఎలాంటి షరతులు లేకుండా అందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు, ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దైద శీను. దుబ్బ రామచంద్రయ్య, మండల కమిటీ సభ్యులు వల్లపు వెంకన్న, చంద్రశేఖర్, అల్లంపల్లి మంగమ్మ, కందిమల్ల వీరారెడ్డి, వల్లపు సోమయ్యవల్లపు చంద్రకళ, మేదరి వెంకులు, సైదులు, అవి రెండ్ల జానయ్య పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ పాపం..
ప్రయివేటు డిగ్రీ, పీజీ విద్యార్థులకు శాపం

- ఎంజీ యూనివర్సిటీ పరిధిలో 140 కాలేజీలు మూసివేత
- 45849 మంది డిగ్రీ విద్యార్థులు, 12950 మంది పీజీ విద్యార్థులు ఫీజురీయింబర్స్‌మెంట్ కోసం ఎదురు చూపులు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు మూడేండ్ల నుంచి చెల్లించడం లేదని కళాశాలలు నడపడం ఇక మా వల్ల కాదని ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో గల డిగ్రీ ,పీజీ, ఇంజనీరింగ్ ఇతర కళాశాలల యాజమాన్యాలు మంగళవారం నుంచి పూర్తిస్థాయిలో తరగతులను నిర్వహించకుండా కళాశాలను మూసివేసి నిరసన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం 2021 విద్యా సంవత్సరం వరకు విడుదలవారీగా చెల్లించిందని నాటి నుంచి నేటి వరకుఫీజు రీయింబర్స్‌మెంట్ రావడంలేదని, పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని 2024 సంవత్సరం వరకు డిగ్రీ పీజీ కళాశాలను కొనసాగించాం ఇకపై నడిపించే పరిస్థితి లేదని అందుకే మూసేస్తున్నామంటూ దసరా సెలవుల కంటే ముందు మహాత్మా గాంధీ యూనివర్సిటీ రిజిస్టార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ప్రయివేటు కాలేజీలో చదువుతున్న విద్యార్థులకు సైతం తమ వంతు సహకారం అందిస్తామని ప్రభుత్వాలుఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టి ఆయా కళాశాలల యాజమాన్యాలకు ఆశ పెట్టి సకాలంలో నిధులు మంజూరు చేయకపోవడంతో ఆయా కళాశాల యాజమాన్యాలు చివరికి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల ఆలస్యాన్ని నిరసిస్తూ నిరవధిక బంద్ కు పిలుపు ఇచ్చారు.



ఫీజు రీయింబర్స్‌మెంట్‌కోసం 140 కాలేజీలు ఎదురుచూపులు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలో ప్రయివేటు డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ బిఈడి కళాశాలలు 140 కొనసాగుతున్నాయి. నల్లగొండలో 70 సూర్యాపేటలో 40 యాదాద్రి భువనగిరిలో 30 కళాశాలలున్నాయి. 2021-22 విద్యా సంవత్సరంలో డిగ్రీ 20527, పీజీ 4525 మంది విద్యార్థులు ఉండగా 2022-23 విద్యా సంవత్సరంలో 15932 డిగ్రీ విద్యార్థులు,4128 విద్యార్థులు ఉండగా, 2023-24 విద్యా సంవత్సరంలో 9386 డిగ్రీ విద్యార్థులు, 4297 మంది పీజీ విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్నారు.

విద్యార్థుల భవిష్యత్తు ప్రధాన్యాతనిస్తూ కళాశాలల యాజమాన్యాలు సంయమనంతో వ్యవహరించాలి

రిజిస్ట్రార్ ఆచార్య అలవాల రవి



ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల ఆలస్యాన్ని పేర్కొంటూ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని ప్రయివేటు, డిగ్రీ ,పీజీ కళాశాలల యాజమాన్యాలు నిరవధిక బంద్‌కు పిలుపు ఇచ్చిన దృష్ట్యా రిజిస్ట్రార్ ఆచార్య ఆలువాల రవి స్పందించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కళాశాల యాజమాన్యాలు సమయమనంతో స్పందించాలని సూచించారు. నాణ్యమైన విద్యను అందించటంలో కళాశాల కృషిని గుర్తుచేస్తూ ముున్ముందు రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలన్నారు. గ్రామీణ విశ్వవిద్యాలయమైన ఎంజీయూ పేద ,బలహీన వర్గాల విద్యార్థులకు విద్య కేంద్రంగా బాసిల్లుతున్న దృష్ట్యా యాజమాన్యాలు సహేతుకంగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. సమస్య పరిష్కారానికి ప్రభుత్వంతో సంప్రదింపులు నెరుపుతూ విద్యాబోధనకు ఆటంకాలు కలగకుండా ముందుకు సాగాలన్నారు.

మూడేండ్లుగా ప్రయివేటు కళాశాలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరం కావాల్సిన పరిస్థితి నెలకొంది. డబ్బులు చెల్లిస్తనే కళాశాలలను నడుపుతామంటూ , తాము ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రయివేటు కళాశాలల యాజమాన్యాలు పేర్కొంటున్నాయి. కళాశాలలను బందు చేసి నిరసన బాట పట్టారు.

అప్పటివరకు కళాశాలలు బందే..

మారం నాగేందర్ రెడ్డి
డిగ్రీ పీజీ కళాశాల,మహాత్మా గాంధీ యూనివర్సిటీ అధ్యక్షులు



మూడేండ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ రిలీజ్ కాలేదు. కళాశాలలు నడపడం కష్టంగా మారింది. దీంతో ఎంతోమంది యాజమాన్యాలు ఆత్మహత్యలు చేసుకున్నాయి. యూనివర్సిటీ పరిధిలో ఉన్న 119 కళాశాలల సంఖ్య నేడు 74 చేరింది. దీనికంతటికి ప్రధాన కారణం ఫీజు రీయింబర్స్‌మెంట్ రిలీజ్ చేయకపోవడం. కొన్ని కళాశాలలు లెక్చలర్లకు ఇప్పటికీ 3 నుండి 5 నెలలుగా జీతాలు ఇవ్వాల్సి ఉంది. లెక్చరర్లు బయటపని చేయలేక, కళాశాలలను వదల లేక సతమతమవుతున్నారు. తక్షణమే ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ రిలీజ్ చేయాలి.

కుటుంబ సభ్యుల పరామర్శించిన కర్నాటి లింగారెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని బట్టుగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుతాటి అర్జున్ మాతృమూర్తి కుతాటి ముత్తమ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. మంగళవారం జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ చైర్మెన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్ర శేఖర్ రెడ్డి ముత్తమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలువేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.పరామర్శించిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పబ్బు యాదగిరి, యూత్ అధ్యక్షులు కిలారీ మురళీకృష్ణ, నాయకుడు నక్కల రామాంజి రెడ్డి, కోట అంజ, వెంకటయ్య పరామర్శించినవారిలో ఉన్నారు.

నేడు మార్కెట్ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-పెద్దవూర

హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం నేడు ఉదయం 10 గంటలకు ఉంటుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మార్కెట్ చైర్మెన్ తుమ్మలపల్లి చంద్ర శేఖర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, యడవెల్లి రంగశాయి రెడ్డిలు హాజరు కానున్నారని, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రారంభం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని మండలంలోని జప్తివీరప్పగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు యడవెల్లి దామోదర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉన్నత విద్యా సంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులందరు ఓటు నమోదు చేసుకోవాలని, ఓటరు నమోదు చేసుకోవడా నికి ఉపాధ్యాయుల సర్వీస్ సర్టిఫికెట్, పాస్‌ఫోటోలు, ఓటరు గుర్తింపు కార్డు, చిరునామా తదితర వివరాలతో పీఆర్‌టీయూ మిర్యాలగూడ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు కందుల వెంకట్‌రెడ్డి, గుర్రం రమేష్, జిల్లా బాధ్యులు గుడిపాటి కోటయ్య, అంబటి శ్రీనులను సంప్రదిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి శిరీష, ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, పోరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, వట్టె మాధవి, టి.శ్రీ నివాస్‌రెడ్డి, జలరాం, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

నవతెలంగాణ-శాలిగౌరారం

గర్భిణులు ఆహారం, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి నెలా నెలా వైద్య పరీక్షలు చేయించుకోవాలని పబ్లిక్ హెల్త్ నర్స్ రాములమ్మ సూచించారు. శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 11వ వారం గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గర్భిణీ పుష్టికరమైన ఆహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పౌష్టికాహార దాతలు చైత్ర ఫౌండేషన్ చైర్మెన్ యంగలి రామకృష్ణ గౌడ్, జ్యోతి దంపతులు, అయ్యూష్ మెడికల్ ఆఫీసర్ వాసవి, సూపర్ వైజర్లు దయామణి, మరియా, ఎంఎల్ హెచ్ పి శ్వేత,లయన్స్ క్లబ్ ప్రతినిధులు దునక వెంకన్న, రామడుగు వెంకట్రామ శర్మ దామెర్ల శ్రీనివాస్,ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలి

- నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

నవ తెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంపర్ధవంతమైన సేవలు అందజేస్తూ సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు. నల్లగొండ సబ్ డివిజన్ పరిధిలోని నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్‌ను మంగళవారం సందర్శించి పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని స్థితిగతులు గురించి ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్, లాక్ అప్, ఎస్‌హెచ్‌ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సీసీటీవీ ల ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. హైవే వెంట ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహించాలనిన్నారు. జిల్లాలో దొంగతనాలు జరగకుండా పగలు,రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. ఆయన వెంట నల్లగొండ డీఎస్పీ శివ రాం రెడ్డి,చిట్యాల సీఐ నాగరాజు, నార్కట్ పల్లి ఎస్ఐ క్రాంతి , పోలీస్ సిబ్బంది ఉన్నారు.

సన్న, దొడ్డు ధాన్యాన్ని వేర్వేరుగా కొనుగోలు చేయాలి

- కలెక్టర్ నారాయణ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్నవడ్లు ,దొడ్డు వడ్లు వేర్వేరుగా కొనుగోలు చేయాలని కలెక్టర్ సీ నారాయణ రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. మంగళవారం తిప్పర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1 నుండి చౌక ధర దుకాణాల ద్వారా లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేయనున్నట్టు ఇది వరకే ప్రకటించిందని, అందువల్ల సన్న వడ్లను ప్రత్యేకంగా కొనుగోలు చేస్తే సన్న బియ్యం పంపిణీ చేసేందుకు అవకాశం ఉంటుందని, దీనివల్ల రైతులకు, కార్డుదారులకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ వానాకాలం పండించిన గ్రేడ్-ఏ ధాన్యానికి రూ.2320, సాధారణ రకానికి రూ.2300 మద్దతు ధరను ప్రభుత్వం ఇస్తున్నదన్నారు. సనధాన్యానికి మరో రూ.500 బోనసు ఇస్తున్నదని తెలిపారు. ప్రయివేటు మిల్లర్లకు ధాన్యాన్ని అమ్మకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. నెలరోజుల పాటు వర్షాలు వచ్చేందుకు అవకాశమున్నందున కొనుగోలు కేంద్రాలలో వర్షానికి ధాన్యం తడవకుండా అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు.తేమ శాతం 17 కన్నాతక్కువ ఉన్న వాటిని అదే రోజు సాయంత్రంలోగా కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలన్నారు. జిల్లాలో తిప్పర్తి ధాన్యం కొనుగోలు సెంటర్ కు ప్రత్యేక స్థానం ఉందని, గతంలో సైతం పెద్ద ఎత్తున ఇక్కడి నుండి ధాన్యం కొన్నట్టు తెలిపారు. జిల్లాలో 375 ధాన్యం కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. గతం కంటే 100 కేంద్రాలు ఎక్కువగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ జూకురి రమేష్ , పీఏసీఎస్ చైర్మెన్ సంపత్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి రామి రెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, డీసీఓ,ఇతర అధికారులు ,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కలాంను ఆదర్శంగా తీసుకోవాలి



- డా.బెల్లి యాదయ్య

నవతెలంగాణ -నకిరేకల్

లక్ష్య సాధనకు పేదరికం అడ్డుకాదని, సంకల్పం బలం ఉంటే దేశ అత్యున్నత పదవిని సైతం అధిష్టించవచ్చునని మాజీ రాష్ట్రపతి, భారత రత్న డా. ఏపిజె అబ్దుల్ కలాం జీవితమే ఉదాహరణ అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు. మంగళవారం ప్రపంచ విద్యార్థి దినోత్సవం, అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని కళాశాల ఐక్యూఏసీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచార్యుడుగా, శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం విద్యార్థుల ఎదుగుదలే లక్ష్యం చేసుకున్నాడన్నారు. కలాంను స్ఫూర్తిగా తీసుకొని చదువును కొనసాగిస్తామని విద్యార్థులు తమ స్పందనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ విభాగం కన్వీనర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీనివాసాచారి అధ్యాపకులు నాగు, ప్రవీణ్ రెడ్డి శ్రీనివాస్, హరిత, శంకర్, నర్సింహాచారి, శివశంకర్, శ్రీను, ఉపేందర్,సతీశ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చిట్యాల : మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ దోర్నాల శివ మాట్లాడుతూ పేపర్ బాయ్ నుంచి శాస్త్రవేత్తగా ఎదిగి మన దేశానికి రాష్ట్రపతి గా సేవలందించిన అబ్దుల్ కలాం గారిని యువత మరియు విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మర్రి రామలింగం, రమ, విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో ఇందిరమ్మ వార్డు కమిటీల ఏర్పాటు

- ప్రతి వార్డు కమిటీలోనూ ఏడుగురు సభ్యులు

నవతెలంగాణ-మిర్యాలగూడ



రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇటీవల అన్ని మున్సిపాలిటీల్లోనూ గ్రామపంచాయతీలలో ఇందిరమ్మ కమిటీలను ఈ నెల 15 వరకు ఏర్పాటు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో మంగళవారం ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు గడువు ముగుస్తుండడంతో మిర్యాలగూడ మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్ అధ్యక్షతన స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్‌తో పాటు వార్డు కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఇందిరమ్మ వార్డు కమిటీలపై ప్రత్యేకంగా చర్చించి వార్డ్ ఆఫీసర్లకు, కౌన్సిలర్లకు ప్రత్యేక ఫారం అందజేశారు. ప్రతి కమిటీలో ఆయా వార్డు చైర్మన్ గా కౌన్సిలర్, కన్వీనర్‌గా వార్డ్ ఆఫీసర్, సమ భావన సంఘ సభ్యులు ఇద్దరూ, ఎస్సీ, ఎస్ టి ల వర్గాల నుంచి ఒకరికి, వెనుకబడిన వర్గాల (బీసీ) నుంచి ఒకరికి జనరల్ (ఓసి) నుంచి ఒకరికి కమిటీలో సభ్యులుగా నియామకం చేయాల్సి ఉండగా ప్రతి వార్డులో ఏడుగురు సభ్యులను నియమించారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలోని 48 వార్డులలో ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు నియామక చర్యలు త్వరితగతిన చేపట్టారు. 48 వార్డులలో ఇందిరమ్మ కమిటీల ద్వారా 336 మంది సభ్యులతో మున్సిపాలిటీ ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు పూర్తయినట్లు తెలుస్తుంది. కమిటీ విధివిధానాలు ఖరారు కాకపోవడంతో ఇందిరమ్మ కమిటీల పని విధానం తెలియజేయాల్సి ఉంది. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా మిర్యాలగూడలో కమిటీల ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేశారు.

ఎల్లాపురం గ్రామ శివారులో భూసర్వే

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



మండలంలోని ఎల్లాపురం గ్రామ శివారులో ఎల్లాపురం తండా సుంకిశాల తండా గిరిజన రైతుల భూములను సర్వే టీం లీడర్ నిడమనూర్ ఎమ్మార్వో కృష్ణయ్య ఆధ్వర్యంలో మంగళవారం సర్వే ప్రారంభమైంది. రెవెన్యూ , ఫారెస్ట్ అధికారులు సుంకిశాల తండా రిహాబిటేషన్ సర్వే నెంబర్లు 1నుంచి 57,సర్వే నెంబరు 255 సరిహద్దులకు గుర్తించడానికి పరిశీలించారు.ఎల్లాపురం గ్రామ శివారులో రెవిన్యూ ఫారెస్ట్ హద్దులు లేక అనేక ఏండ్ల నుంచి ఫారెస్ట్ అధికారులకు గిరిజన రైతులకు మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ధరణిలో ఉన్న లోపాలను సరి చేసి భూ సర్వే తో శాశ్వత పరిష్కారానికి నాంది పలికనున్నారు. తిరుమలగిరి సాగర్ మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడానికి కృషిచేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డికి ,నల్గొండ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి ఎమ్మెల్యే జయవీర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ,గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర శంకర్ నాయక్, కేతవత్ రామకృష్ణ నాయక్ లు వారి తరుపున ఆ గ్రామ రైతుల తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్వేయర్లు విజయ్, లక్ష్మణ్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గిరి, ఉప సర్పంచ్ రవీందర్, గిరిజన కార్మిక విభాగ జిల్లా అధ్యక్షులు కెతావత్ నాగేష్ నాయక్, మాజీ సర్పంచ్ బీమ్లా నాయక్, బిచ్చు నాయక్ ఎంపీటీసీ దేవు నాయక్, రమావత్ లాలూ నాయక్ హనుమంతు, హాథిరామ్ నాయక్, సోమ్లా నాయక్ మత్రు,దేవా, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ మంచినీళ్లు వచ్చే విధంగా చూడాలి

నవతెలంగాణ -కొండమల్లేపల్లి



ప్రతి ఇంటికి పరిశుభ్రమైన మిషన్ భగీరథ మంచినీరు వచ్చే విధంగా చూడాలని మిషన్ భగీరథ డివిజన్ ఈఈ కేతావత్ నగేష్ , ఎంపీడీవో బాలరాజు రెడ్డి అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయం నందు మిషన్ భగీరథ ఆధ్వర్యంలో గ్రామ మంచినీటి సహాయకులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గ్రామాల్లో పైప్ లైన్లు లీకేజీలు కాకుండా ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలన్నారు. ఈ శిక్షణా తరగతులు మరో నాలుగు రోజుల వరకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల మిషన్ భగీరథ ఏఈలు లింగం, శేఖర్ కుమారి, శ్రీలేఖ, కే వెంకటేష్, మండల స్పెషల్ అధికారి సి వి ఎన్ రావు ,మిషన్ భగీరథ సిబ్బంది, ఇన్‌స్పెక్టర్లు హెల్పర్లు ల్యాబ్ సిబ్బంది మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

గౌడ కులస్తులకు సేఫ్టీ మోకులు

నవతెలంగాణ-మునగాల



ప్రభుత్వం గౌడ కులస్తులకు సేఫ్టీ మోకులు అందించటం ఎంతో సంతోషకరమని కౌండిన్యగౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుండు అంజయ్య అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గీత కార్మికులకు ప్రమాదాల నివారణ కోసం సేఫ్టీమోకులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. మండలం నుంచి 40 మందికి ట్రైనింగ్ ఇప్పించి మోకులు అందించేందుకు కృషి చేసినట్లు ఆయన తెలిపారు. కాటమయ్య రక్షణ కవచాల కిట్టుకు మునగాల గ్రామం నుండి బత్తిని సీతారాములు, అనంతుల రాములు, మండవ వెంకటేశ్వర్లు, వత్సవాయి రాములు, బత్తిని నాగరాజు లను ఎం పికైనట్లు తెలిపారు.

ఇందిరమ్మ కమిటీలను పార్టీలకతీతంగా వేయాలి

నవతెలంగాణ-నాగారం

ఇందిరమ్మ కమిటీలు ప్రభుత్వం పార్టీలకతీతంగా వేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కడియం కుమార్ అన్నారు మంగళవారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన పాల్గొని ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇండ్లను ఇవ్వాలని ఖాళీ స్థలం లేని పేదలకు ఇల్లు నిర్మించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు ఈ సమావేశంలో సిపిఎం పార్టీ నాయకులు గుడిపూ డి వెంకటేశ్వర్లు కండే బిక్షము నిర్మల మారయ్య రామగుంట్ల రాములు యాదమ్మ స్వరూప అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు వ్యతిరేకంగా
17 నుండి 28 వరకు దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు

- సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

దేశ వ్యాప్తంగా రోజు రోజుకు పెరుగుతున్న అధిక ధరలకు వ్యతిరేకంగా అక్టోబర్ 17 నుండి 28 వరకు జరిగే దేశవ్యాప్త ఆందోళన జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గం సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు దేశ వ్యాప్తంగా అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలను అరికట్టేందుకు చర్యలు చేపట్టడంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం గోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. పెరిగిన ధరలతోపేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధరల భారం ప్రజలపై



పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ ఆహార సంస్థలో మొలుగుతున్న బియ్యం, గోధుమలు తదితర వస్తువులను పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. బ్లాక్ మార్కెట్ లో నిలువ ఉంచిన నిత్యవసర వస్తువులను వెలికి తీసి పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. మూసి కాలువపై నివాసముంటున్న పేదలకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసి వారికి ఇల్లు నిర్మించిన తర్వాత పేదల ఇండ్లను కూల్చివేయాలని సూచించారు. రైతు బంధు, రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలను పక్కకు పెట్టి ప్రజా ప్రయోజనాలు, అభివృద్ధిపై దృష్టిసారించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ(ఎం) నిరంతరం కష్టజీవుల హక్కుల కోసం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. సిపిఐ (ఎం) పార్టీ గ్రామస్థాయి నుండి, ఆల్ ఇండియా స్థాయి వరకు మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభల సందర్భంగా లోపాలను సవరించుకొని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకొని పార్టీ విస్తరణ పై దృష్టిపెడుతున్నామన్నారు. ఈ మహాసభల విజయవంతం కై ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నగరపు పాండు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చినుకు పడిందంటే చిత్తడే...

- పాదాచారులు, వాహనదారులు ఇబ్బందులు

నవతెలంగాణ-నేరేడుచర్ల



పల్లె ప్రజలు నిత్యం తమ అవసరాల కోసం మండల కేంద్రానికి రాకపోకలు సాగించే గ్రామీణ రోడ్లు పూర్తిగా ధ్వంసమై గుంతలమయంగా మారడంతో వారికి ఇబ్బందులు తప్పడం లేదు. మండలంలోని దిర్శించర్ల నుంచి చిట్టేపు వారిగూడెం, ముత్యాలమ్మ కుంట గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి రావాలంటే మట్టి రోడ్డే దిక్కు. అది కూడా గుంతల మయంగా మారడంతో వర్షాలు పడితే నడక నరకయాతనగా మారుతోంది. ప్రతీ రోజు పాఠశాల, కళాశాలకు వెళ్లే విద్యార్థులతో పాటు వివిధ పనుల నిమిత్తం వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ప్రధానంగా చిట్టేపువారిగూడెం, ముత్యాలమ్మ కుంట గ్రామాల ప్రజలు సైతం ఇబ్బందులు పడుతు న్నారు. చినుకు పడితే చాలు రోడ్లు చిత్తడిగా మారడంతో గ్రామాలకు వెళ్లాలంటే ద్విచక్ర వాహనదారులు బురదలో జారి కిందకు పడుతున్నారు. గ్రామస్థులు పలు మార్లు బీటీ రోడ్డు వేయాలని గత ఎమ్మెల్యేతో పాటు ప్రస్తుత అధికార పార్టీ నాయకుల, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలనలో నిధులు లేక అంతకంటే ఎక్కువ ఇబ్బందులు పడుతున్నట్టు ప్రజలు అంటున్నారు. రోడ్డు వేయకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా బీటీ రోడ్డు వేసి గ్రామీణ రోడ్లను బాగు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్న మోడీ ప్రభుత్వం

- కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీలు అమలు చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

ప్రజల సంపదను మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి విమర్శించారు.మంగళవారం ఆత్మకూర్ (ఎస్) మండలం నిమ్మికల్ గ్రామంలో ఎస్, ఎన్ ఫంక్షన్ హాల్ లో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, నూకల గిరి ప్రసాద్ రెడ్డి,గోలి భాగ్యమ్మ అధ్యక్షతన నిర్వహించిన ఆ పార్టీ మండల 8వ మహాసభలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైనటువంటి నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని వారు విమర్శించారు. దేశంలోని మతోన్మాద శక్తులు , దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండటం వల్ల మైనార్టీ మతాలపై రోజురోజుకు తీవ్రమైన దాడులు పెరుగుతున్నాయన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని వారు



విమర్శించారు. రాష్ట్రంలో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని అన్నారు. వెంటనే హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని మాటలకే పరిమితమైందని, 60 శాతం మంది రైతుల కంటే ఎక్కువ రైతులకు రుణాలు మాఫీ చేయలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలనిడిమాండ్ చేశారు. అంతకుముందు పార్టీ పతాకాన్ని ఆ పార్టీ సీనియర్ నాయకురాలు గంపల ఎల్లయ్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆత్మకూర్(ఎస్) మండలంలో ఈ మూడు సంవత్సరాల కాలంలో సిపిఎం పార్టీ నిర్వహించిన ప్రజా పోరాటాల నివేదికను మండల కార్యదర్శి అవిరె అప్పయ్య ప్రవేశపెట్టారు. అంతకుముందు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, మల్లు స్వరాజ్యం, బుద్ధదేవ్ భట్టాచార్య, పెన్నా అనంతరామ శర్మ, గుండు అబ్బయ్య, పోక బత్తిని వీరయ్య, ఎరిజర్ల నారాయణ, పేరుమల్ల ఇస్తారి తదితర అమరవీరులకు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,మట్టి పెళ్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు దండా వెంకటరెడ్డి, వేల్పుల వెంకన్న, చిన్నపంగి నరసయ్య, వన్ టౌన్ కార్యదర్శి వల్లపుదాసు సాయికుమార్, మండల కార్యదర్శి అవిరె అప్పయ్య, మండల కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, నూకల గిరి ప్రసాద్ రెడ్డి, సాన బోయిన ఉపేందర్, సోమిరెడ్డి దామోదర్ రెడ్డి, యాతాకుల మల్లయ్య, అండం నారాయణమ్మ, తండా చంద్రయ్య, గోలి భాగ్యమ్మ, గంపల ఎల్లయ్య, దండ శ్రీనివాస్ రెడ్డి, గుండు లింగయ్య, రాచకొండ సైదులు, బెల్లంకొండ చక్రయ్య, నవిలే రవి పాల్గొన్నారు.

ఐకేపీ కేంద్రాలను ప్రారంభించాలి

నవతెలంగాణ-మునగాల



మండలంలో ఐకేపీ కేంద్రాలను ప్రారంభించే విధంగా చర్యలు తీసు కోవాలని డిప్యూటీ సీఈఓ మండల ప్రత్యేక అధికారి శిరీష ఆదేశించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాల స్పెషల్ ఆఫీసర్స్, పంచాయితీ కార్యదర్శులతో మండల రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వానకాలంలో రైతులు పండించిన వరి పంటలను ఐకేపీల ద్వారా కొనుగోలు చేయాలని సూచించారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి లేబర్ బడ్జెట్ కనుగుణంగా ప్రతి గ్రామంలో 300శాతం ఈజీఎస్ పనుల గుర్తింపు కార్యక్రమం పూర్తి చేయాలని తెలిపారు. అగ్రికల్చర్, హార్టికల్చర్, ఇరిగేషన్ అన్ని డిపార్ట్మెంట్లను అనుసంధానం చేసుకొని నవంబర్ 20వ తేదీలోపు పనుల గుర్తింపు పూర్తి చేయాలని కోరారు. సోషల్ ఆడిట్ ఫైల్స్ నిర్వహణ, గ్రామ పంచాయతీ రికార్డుల నిర్వహణ వచ్చే సంవత్సరానికి నర్సరీ నిర్వహణలు సక్రమంగా వుండాలని చెప్పారు. అనంతరం ఎంపీడీవో రమేష్ దీన్ దయాళ్ తో కలిసి ఆకుపాముల గ్రామంలో నిర్వహిస్తున్న గాలికుంటు వ్యాధు ల వ్యాక్సినేషన్ను సందర్శించారు. ఎల్ఆర్ఎస్ ప్లాట్స్ పరిశీలన చేశారు. ఈ సమావేశంలో తాహసీల్దారు వలిగొండ ఆంజనేయులు ఎం పీడీవో రమేష్ దీన్దయాళ్, ఏపి ఓ శైలజ, సిసి కల్యాణ్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, టిఏలు, ఐకెపిలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల ధరల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు

నవతెలంగాణ-తిరుమలగిరి



నిత్యావసర సరుకుల ధరల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని పండుగ రోజుల్లో కూడా పేద ప్రజలు ఏమి కొనలేని, తినలేని పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వాలు ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని తాటిపాముల గ్రామంలో రాంపల్లి వెంకటయ్య అధ్యక్షతన ఆ పార్టీ శాఖ మహాసభ నిర్వహించారు. నాయకులు పులిమామిడి సోమయ్య జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు తగ్గినప్పటికీ కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించకపోవడంతో ఆయిల్ కంపెనీలు కోట్ల రూపాయలు దండుకుంటున్నాయన్నారు. మోడీ ప్రభుత్వం కార్పోరేట్ శక్తుల లాభాల కోసం పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి ప్రజలపై భారాలు వేయడం దారుణమని విమర్శించారు. జమిలి ఎన్నికల పేరుతో ప్రజాస్వామిక హక్కుల హరించి ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీయాలని మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. దీనిని ప్రజల తిప్పి కొట్టాలని పిలుపు ఇచ్చారు. అనంతరం బందెల అబ్రహం మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, వెంకటయ్య, అయ్యన్న, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు అండ సీపీఐ(ఎం) జెండా



- పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు
- సీపీఐ(ఎం)లో చేరిన పలుకుటుంబాలు

నవతెలంగాణ-చివ్వెంల

సీపీఐ(ఎం) జెండా పేద ప్రజలకు అండ అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని వల్లభపురం శాఖ మహాసభ భూషయ్య అధ్యక్షతన మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మాజీ మండల కార్యదర్శి పల్లేటి వెంకన్న ఆధ్వర్యంలో పది కుటుంబాలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సీపీఐ(ఎం) చేసే పోరాటాలకు ఆకర్షితులై పార్టీకి దూరమైన చాల మంది ఆత్మ విమర్శ చేసుకొని తిరిగి మాతృ పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. స్వాతంత్ర్య పోరాటం కాలం నుండి తెలంగాణా సాయుధ పోరాట కాలం వరకు కమ్యూనిస్టులు ఎన్నో త్యాగాలు చేసిన చరిత్రకు ఎర్రజెండాకు ఉందన్నారు. పాలక బూర్జువా పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు భ్రమలు కల్పించి ఆ తర్వాత వాగ్దానాలు మరిచి పోయిన పరిస్థితి ఉంటుందన్నారు. ప్రజలకు భూమి పంచాలి, విద్య, వైద్య ప్రజలకు అందుబాటులోకి తీసుక రావాలంటే బడ్జెట్ లో నిధులు కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 17 నుండి సిపిఎం కేంద్ర కమిటీ పిలుపు మేరకు ధరల పెరుగుదలపై దేశ వ్యాప్తంగా అన్ని మండల, పట్టణ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలందరూ పాల్గొనాలని పిలుపు ఇచ్చారు. అనంతరం వల్లభ పురం గ్రామ శాఖ కార్యదర్శిగా నాశ బోయిన భూషయ్యను ఏక గ్రీవంగ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, మండల కార్యదర్శి బచ్చలకూర రామ్ చరణ్, సోమయ్య, అబ్రహం, నాగయ్య, రాములు, తీర్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులకు అడ్డుకట్టేది

- మండలంలో నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు
- ఎంఆర్పీకి మించి ధరలు
- పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు

నవతెలంగాణ-కోదాడటౌన్



అనంతగిరి మండలంలోని గ్రామాలలో బెల్ట్ షాపుల దందా జోరుగా కొనసాగుతోంది. గ్రామాల్లో పేరుకు కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ.. లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. సొంత ఇండ్లలో పెద్ద ఫ్రిజ్‌లు ఏర్పాటు చేసుకుని బీర్లు విక్రయిస్తున్నారు. వైన్ షాపుల యజమానులు ఆటోల ద్వారా మద్యాన్ని ఊరూరా సరఫరా చేస్తున్నారు. తమకు కేటాయించిన గ్రామాలకు నిత్యం ఆటోల ద్వారా పంపించి అమ్ముతున్నారు. మద్యం మత్తులో మందుబాబులు నిత్యం గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

అందుబాటులో.. ఎనీ టైం మద్యం

అనంతగిరి మండలంలో 19 గ్రామాలు ఉన్నాయి. ఒక్కొక్క గ్రామంలో 50 నుండి 70 షాపుల వరకు నడుస్తున్నాయి. బెల్ట్ షాపులన్నీ ఏనీ టైం మందు అనే పద్ధతిలో నడుస్తున్నాయి. మద్యం దుకాణాలు మూసిన తర్వాత తెల్లవారుజాము 2 నుంచి 3 గంటల వరకు మందుబాబులకు మద్యం దొరుకుతోంది. తలుపు తట్టి పలానా వాడిని వచ్చానంటే ఏ టైంలోనైనా మద్యం ఇస్తున్నారు. తెల్లవారుజామునే గ్రామాల్లో తిరిగి బెల్టాపులకు మద్యాన్ని డంప్ చేస్తున్నట్టు సమాచారం. అన్ని సంబంధిత అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఎమ్మార్పీకి మించి ధరలు !

వైన్ షాపు నిర్వాహకులు ఎమ్మార్పీకి మించి క్వార్టర్‌పై, బీర్ బాటిల్‌పై రూ.20, ఫుల్ బాటిల్‌పై రూ.80 పెంచి బెల్టు షాపులకు విక్రయిస్తున్నట్టు ఆరోపణలూ ఉన్నాయి. ఎక్సైజ్ శాఖ రూల్స్ ధిక్కరించి వైన్ షాపులో నిర్వాహకులు ఎమ్మార్పీకి మించి బెల్టు షాపులకు మద్యం అమ్ముతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మద్యం ప్రియులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అలాగే.. బెల్టు షాపుల వారు అదనంగా మరో రూ.20 పెంచి కస్టమర్లకు విక్రయిస్తున్నారు. క్వార్టర్ పై రూ.30, హాఫ్ పై రూ.60, ఫుల్ పై కనీసం రూ.120, బీర్ పై రూ.30నుంచి రూ.50 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని మందుబాబులు పేర్కొంటున్నారు. పుట్టగొడుగుల్లా బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. అధిక ధరలే కాకుండా ఖాతా బుక్ పెట్టి వడ్డీ వసూలు కూడా చేస్తున్నట్టు సమాచారం. దీనివలన అనేక మంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కాపురాలు వీధిపాలవుతున్నాయి.

సొంత మనుషులతో తనిఖీలు..

ఇదిలా ఉండగా అనంతగిరి వైన్స్ సిండికేట్‌గా మార్చి గ్రామాలకు మందు సప్లై చేస్తున్నారు. గ్రామాలలో మందు అమ్మేవారు ఇక్కడ సిండికేట్ వద్దనే తీసుకోవాలి. అలా కాకుండా బయట తీసుకున్న వేరే దగ్గర నుండి తీసుకొచ్చి మందు అమ్మిన సదరు సిండికేట్ ఏర్పాటు చేసిన మనుషులు ఇండ్లలోకి చొరబడి తనిఖీల పేరుతోటి బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపణలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా స్థాయి ఉన్నత ఆఫీసర్లు గ్రామాల్లో బెల్టు షాపుల మూసివేత దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అద్దెభవనాల్లో నడుస్తున్న గురుకులాలకు తక్షణమే అద్దె చెల్లించాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ డిమాండ్

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలకు తక్షణమే అద్దెలు చెల్లించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 12 నెలలు నుండి తమకు అద్దె చెల్లించడం లేదని తాము చేసేది ఎమిలేక మూసివేస్తున్నామని యాజమానులు తాళం తీయడం లేదని పేర్కొన్నారు. విద్యాసంస్థకు వచ్చిన విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్స్ అంతా బయటే ఉన్నారని తెలిపారు. అధికారులు మాట్లడుతున్న తాళాలు తీయడం లేదని, తక్షణమే ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వం అద్దె చెల్లించక పోవడాన్ని నిరసిస్తూ భవనాల యజమానులు మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, హాస్టళ్లకు తాళాలు వేశారని దీంతో దసరా సెలవుల అనంతరం పాఠశాలలకు వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు బయటే ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. తుంగతుర్తి, హుజూర్‌నగర్, బెల్లంపల్లి, తాండూరు, వరంగల్, భూపాలపల్లి, తొర్రూర్, భువనగిరిలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లకు భవన యజమానులు తాళాలు వేయడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. ఒక్కప్రక్క ఇంటిగ్రేడెడ్ గురుకులాలు అంటూనే ఉన్న గురుకులాలు సమస్యలు పరిష్కారం చేయడం లేదని తెలిపారు. అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలు ఇప్పటికే అనేక సమస్యలతో సతమతమవుతున్న నేపథ్యంలో తాళాలు వేయడం తో మరిన్నీ సమస్యలు తీవ్రతరం అవుతాయని తక్షణమే సమస్యలు పరిష్కారం చేయాలని పేర్కొన్నారు.

నల్లజెండాలతో నిరసనను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కోదాడరూరల్

రైతన్నల ఆధ్వర్యంలో నేడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల ముందు నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి అని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేసి మరీ నమ్మించి, గంపగుత్తుగా ఓట్లేయించుకొని, తీరా గద్దె నెక్కినాక అలవిగాని నిబంధనలతో, ఎంక్వయిరీలు వాయిదాలు అంటూ మరోమారు మోసం చేయాలని చూస్తున్నారని తెలిపారు. రైతు నిరసన ప్రదర్శనలో ప్రతి రైతు పాల్గొని విజయవంతం చేయాలని, తద్వారా రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటలకు రూ.500ల బోనస్ పథకాలు అమలయ్యేలా యావత్తు రైతాంతంగం పోరాడాలని తెలిపారు.

అచ్యుత్ కుమార్‌కి వరించిన కారు

నవతెలంగాణ-సూర్యాపేట

దసరా పండుగ సందర్భంగా జిల్లా కేంద్రానికి చెందిన వీరాచారి దాబా హోటల్ నిర్వాహకులు అచ్యుత్ కుమార్ ఉషా దంపతులు తమ కూతురు ఆద్యకి స్థానిక సీఎంఆర్ షాపింగ్ మాల్‌కి వెళ్లి వస్త్రాలను కొనుగోలు చేశారు. కాగా సీఎంఆర్ వారు కొనుగోలు చేసిన అందరికి కూపన్లు ఇచ్చారు. దసరా పండుగ సందర్భంగా కూపన్లు డబ్బాలో వేసిన వారికి మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ చేతుల మీదుగా లాటరీ తీయగా అచ్యుత్ కుమార్ పేరు మీద నాలుగు లక్షల ముప్పైఐదు వేల విలువైన మారుతీ ఆల్టో కారు వరించింది. సోమవారం రాత్రి సీఎంఆర్ నిర్వాహకులు కారు తాళం చెవిని అచ్యుత్ కుమార్‌కి అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వీరాచారి, ఉపేంద్రా చారి, సీఎంఆర్ మేనేజర్ కాశీ విశ్వంత్, సిబ్బంది సతీష్, రాంబాబు, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ గురుకుల పాఠశాలకు తాళం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాల భవనం అద్దెను సంవత్సరకాలంగా ప్రభు త్వం యాజ మాన్యానికి చెల్లించక పోవ డంతో మంగళ వారం భవన యజమాని మైనారిటీ గురు కుల పాఠశాల గేటుకు తాళం వేసి సిబ్బందిని పాఠశాలకు వెళ్లి తమ విధులు నిర్వర్తించకుండా అడ్డుకున్నారు. గత్యంతరం లేక పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది ఆరు బయట చెట్ల కింద కూర్చున్నారు. దీంతో విద్యార్థులు పాఠశాలకు హాజరు కాలేదు భవనం యజమాని మాట్లాడుతూ గత నెల 20వ తేదీన మైనారిటీ గురుకుల పాఠశాల లకు అద్దెకు భవనాలు ఇచ్చిన యజమానులంతా సమావేశం 6వతేదీ నుండి 14వ తేదీ వరకు ప్రభుత్వం అద్దెలు చెల్లించకపోయినట్లయితే తాళావేయాలని నిర్ణయాన్ని తీసుకున్నట్లు తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు రావలసిన అదే బకాయిలను చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రిన్సిపల్ రెహానా బేగంకు వినతిపత్రం సమర్పించారు

ప్రిన్సిపల్ రెహానా బేగం వివరణ..

పాఠశాల భవన యజమాని గేటుకు తాళం వేసి సిబ్బందిని లోనికి పోనివ్వలేదని చివరకు తమ అభ్యర్థనపై తాళం తీసి సిబ్బందిని పని చేసుకోవడానికి అనుమ తిచ్చాడన్నారు. విషయం ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు.

ప్రయివేటు, డిగ్రీ , పీజీ కళాశాలల నిరవధిక బంద్ ప్రారంభం

నవతెలంగాణ-తిరుమలగిరి



ఫీజురీయాంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 14న రాష్ట్రంలోని ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాలల యజమానులు నిరవధిక బంద్ ప్రారంభించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రగతి ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల యాజమాన్యం , అధ్యాపకులు నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ తెలంగాణలో ప్రయివేటు డిగ్రీ ,పీజీ కళాశాలల నిర్వాహకుల పరిస్థితి దయనీయంగా తయారైందని, కనీసం భవనాల అద్దెలు చెల్లించడానికి డబ్బులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా ఫీజు బకాయిలు చెల్లించకపోవడం వలన కళాశాల నిర్వహించలేని పరిస్థితిలో ఉన్నామని, మూడేళ్లుగా 2400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని వాటిని చెల్లించేంతవరకు పోరాడతామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం నాగయ్య, నరోత్తం రెడ్డి, నరసయ్య,అధ్యాపకులు సైదులు,సత్యనారాయణ, శ్రీనివాస్, సుధాకర్, యాకన్న, ఓంకార్, కృష్ణ, కిరణ్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి టీకాలు ప్రారంభం

నవతెలంగాణ-నాగారం

మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో మంగళవారం పశువులకు గాలికుంటు వ్యాధికి నివారణ జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా 109 తెల్ల పశువులకు 69 నల్ల పశువులకు టీకాలను వేసినట్లు పేర్కొన్నారు గాలి కుంటి వ్యాధి సోకిన పశు వులు సరిగ్గా మేత మేకపోవడం కుండడం చొంగ కారడం ఇసుకపోవడం లాంటి వ్యాధి లక్షణాలు కనబడతాయని సూచించారు. ఇలాంటి వ్యాధి లక్షణాలు కనబడినట్లయితే వెంటనే నివారణ టీకాలను మండల వైద్యాధికారులతో వేయించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు నాలుగు నెలలు వయసు దాటిన ప్రతి పశువుకు ఈ టీకాలను వేయించాలని సూచించారు ఈ ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సహాయ సంచాలకులు డాక్టర్ బి రవి ప్రసాద్ మండల పశు వైద్యాధికారి రవి కుమార్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
3
బుధవారం | అక్టోబర్ 16, 2024 | www.navatelangana.com



కారు బోల్తా.. టీనేజర్ మృతి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

కారు బోల్తాపడి ఓ టీనేజర్ మృతి చెందిన ఘటన సోమవారం రాత్రి మండల పరిధిలో ఎన్‌హెచ్163పై చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం, దౌలత్‌నగర్ గ్రామానికి చెందిన ఐదుగురు యువకులు కారు(బెలీనో టిఎస్03 ఈజెడ్6415)లో సోమవారం రాత్రి వరంగల్ నుండి హైదరాబాద్‌కి వెళ్తుండగా.. వరంగల్-హైద్రాబాద్ ఎన్‌హెచ్ 163 రోడ్డుపై యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు స్టేజ్ దగ్గరలో కారు బోల్తా పడింది. ఈ ఘటనలో వీరమల్లు వినీత్(17) అక్కడిక్కడే మృతి చెందాడు. ప్రమాదానికి గురైన కారును వినీత్ స్నేహితుడు అంకుశ్ నడిపినట్టుగా తెలిపారు. ఇట్టి ప్రమాదంపై వినీత్ తండ్రి భిక్షపతి ఇచ్చిన పిర్యాదుపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో మంగళవారం రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో భారతరత్న మాజీ భారత రాష్ట్రపతిఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు, చిత్రపటానికి పూలమాలలు వేసి నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు పులిపలుపుల మహేష్ మాట్లాడుతూ మహెూన్నతమైన వ్యక్తి ఏపీజే అబ్దుల్ కలాం అని, ది గ్రేట్ ఇండియన్ భారత దేశపు మిస్సైల్ మెన్ గా పేరు పొందాడని కొనియాడారు.1998లో భారత దేశ పొక్రాన్ అణు పరీక్షలలో కీలకమైన సంస్థగత సాంకేతిక రాజకీయ పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు పరిగెల రాములు, మిట్ట శంకరయ్య ,కటకం రాజు, కళ్లెం రాజు, అయిలీ సందీప్, ఘనగాని రామచందర్, ఎండీ గౌడ్ ,ఫయాజ్, గ్యదపాక నాగరాజు, బందెల విష్ణు,మొరిగాడి సిద్ధులు, తోట ప్రశాంత్, సిలువేరు కుమార్ ,మురిగాడి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు సక్రమంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

నవ తెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



ఈ వానాకాలం సీజన్ వరిధాన్యం కొనుగోళ్లను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సక్రమంగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్‌లతో కలిసి కలెక్టర్ ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోలుపై ఏఈఓలు, డీపీఎంలు, ఏపీఎంలు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ లకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని అన్నారు. అలాగే జిల్లాలో 369 కొనుగోలు సెంటర్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అందులో 322దొడ్డు రకం, 47 సన్నరకం వరిధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారిగా ప్రతిష్టాత్మకంగా సన్న రకం ధాన్యంపై రూ. 500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాకు రూ. 2,320 మద్దతు ధర, సాధారణ రకానికి రూ. 2,300 రూపాయలుగా ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందని అన్నారు. రైతులు శుభ్రపరిచిన ధాన్యాన్ని సెంటర్లకు తీసుకొని రావాలని అన్నారు.ధాన్యం కొన్న మూడు రోజులోనే రైతులకు చెల్లింపు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకానికి వేర్వేరుగా రికార్డులను సరైన విధంగా నిర్వహించాలని, మూవెమెంట్ ప్లాన్ రిజిస్టర్‌లను సన్న, దొడ్డు రకానికి వేరుగా నిర్వహించాలన్నారు. ఐకెపి సెంటర్లలో రైతులకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి ధాన్యం బస్తాలపై నెంబర్ ఉండాలని, దీనిని ప్రతి కొనుగోలు కేంద్ర నిర్వాహకులు కచ్చితంగా పాటించాలని, దొడ్డు రకాల,సన్న రకాల సెంటర్ లను ఏఈఓలు ప్రతి కొనుగోలు కేంద్రాలను సందర్శించాలన్నారు. సన్న బియ్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ వానాకాలం పంట కొనుగోళ్ల ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఏ కేంద్రంలో అయినా ఈ సన్నాలకు రూ. 500 బోనస్ పట్ల అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, డయల్ గ్రెయిన్ క్యాలిబర్ లు, చెక్ పోస్టులు, టోకెన్ ల జారీ, వేయింగ్ మెషీన్ లు, ప్యాడీ క్లీనర్ లు, తదితరాల ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వానాకాలం ధాన్యం కొనుగోలు లో ఏవైనా సమస్యలు తలెత్తిన రైతులు లేదా ఇతరులు ఈ టోల్ ఫ్రీ నెంబర్ 7995120554 కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని, సంబంధిత అధికారులు ఆ సమస్యను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి ,రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్,డీసీఎస్ఓ వనజాత , డీఎం సివిల్ జగదీష్ కుమార్ ,డి పి మ్ సునీల్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియకు ప్రణాళికతో ముందుకెళ్లాలి

ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ఆయా శాఖల అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సీఈఓ లతో, పీపీసీ సెంటర్ ఇన్చార్జిలు, ట్యాబ్ ఎంట్రీ అపరేటర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. పంట విక్రయం విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పూర్తిగా పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ప్రతి కేంద్రంలో తప్పనిసరిగా వేయింగ్ మిషన్, ఆన్లైన్లో వివరాలు నమోదు కోసం ట్యాబ్‌లు సమకూర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, జిల్లా కోపరేటీవ్ అధికారి శ్రీధర్, జిల్లా సహకార ఆడిట్ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, డిసిఎస్ఓ వన జాత, డీసీఎంఎస్ జగదీష్ కుమార్, వివిధ మండలాల సీఈఓ లు, ట్యాబ్ ఇంచార్జీలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రేపు సీపీఐ(ఎం) మండల మహాసభ



- జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి మల్లేశం పిలుపు

నవతెలంగాణ-తుర్కపల్లి

రేపు సీపీఐ(ఎం) తుర్కపల్లి మండల మహాసభ జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) ఆఫీసులో గడ్డమీది నరసింహ అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్టోబర్ 17న తుర్కపల్లి జేఎంఎం ఫంక్షన్ హాల్ నిర్వహించనున్న సీపీఐ(ఎం) 8వ మండల మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభలో గత మహాసభ నుండి నేటి వరకు జరిగిన ఉద్యమాన్ని సమీక్షించుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందని ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బట్టుపల్లి అనురాధ, కల్లూరి మల్లేశం హాజరవుతున్నారన్నారు. ఈ మహాసభను విజయవంతం చేయాల్సిందిగా ప్రజలను పార్టీ సభ్యులను సానుభూతిపరులను కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మండల నాయకులు కొక్కొండ లింగయ్య తలారి మాతయ్య తూటి వెంకటేశం పాల్గొన్నారు.

'బీఈడి విద్యార్థులకు న్యాయం చేయాలి'



నవతెలంగాణ-బొమ్మలరామారం

డీఎస్సీ 2024 ఉద్యోగ నియామకాల్లో బీఈడీ అభ్యర్థులకు అన్యాయం జరిగిందని, రాబోయే డీఎస్సీలో తమకు న్యాయం చేయాలని తహసీల్దార్ శ్రీనివాస్‌రావుకు బీఈడీ అభ్యర్థుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు ఎలబోయిన శ్రీహరి, మైలారం జంగయ్య,సానాల శ్రీశైలం మాట్లాడుతూ.. ఎస్జీటీ అభ్యర్థులు స్కూల్ అసిస్టెంట్‌లో ప్రమోషన్లు ఇవ్వడం వల్ల ఎస్ఎం పోస్టులు చాలా తగ్గిపోయాయని, బీఈడీ అభ్యర్థులకు మాత్రం ఎస్జీటీకి అవకాశం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా రెండు శాతం జనాభా లేని వాళ్ళకు పదిశాతం ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఇవ్వడం వల్ల ఎక్కువ నష్టం వాటిల్లిందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్ తర్వాత జనరల్ కోటాలో ఈ డబ్ల్యూఎస్ వారికి అవకాశం ఇవ్వాల్సి ఉండగా మొత్తం పోస్టుల్లో పదిశాతం ఇవ్వడం సమంజసం కాదన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణ తర్వాతే నియామకాలు చేపడుతానన్న ముఖ్యమంత్రి ఏకపక్షంగా డీఎస్సీ నియామకాలు చేయడంతో మాదిగ అభ్యర్థులకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థులకు ఎస్జీటీ లో అవకాశం లేదన్న సుప్రీంకోర్టు తీర్పు రద్దు కోసం అసెంబ్లీ తీర్మానం చేయించాలని, వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరారు.

'పీడీఎస్‌యూ అర్ధశతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి'



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యూ ఏర్పడి 50 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ఈ నెల 18న ఆలేరు మండల కేంద్రంలో 24న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే సభలను ప్రస్తుత, పూర్వ విద్యార్థులు, ప్రగతిశీల శక్తులు పాల్గొని విజయవంతం చేయాలని, సంఘం పూర్వ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం నాగరాజు, బేజాడి కుమార్ కు పిలుపునిచ్చారు. ఆలేరు మండల కేంద్రంలో మంగళవారం శతాబ్దోత్సవ సభను విజయవంతం చేయాలని కోరుతూ పట్టణంలో నిధి సేకరణ, ప్రచారం నిర్వహించారు. ఆ నెల 18న ఆలేరు దినేష్ గార్డెన్లో జరుగు జిల్లా సభ, 24న ఓయూలో రాష్ట్ర స్థాయి సభ నిర్వహిస్తున్నామనీ, ఈ సభకు ప్రస్తుత పూర్వ విద్యార్థులు, మేధావులు హాజరై ఈ సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు ఆర్.ఉదయ్, ప్రవీణ్, ఇ. శ్రీనివాస్, ఇ. కుమార్, బాలకృష్ణ, ఆకుల కృష్ణ, మహేష్, కుమారస్వామి, మురళి, మధు పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి: పోచంపల్లిలో పీడీఎస్‌యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పీడీఎస్‌యు అర్ధశతాబ్ది ఉత్సవాన్ని విజయవంతం చేయాలని మంగళవారం గోడప్రతులను విడుదల చేశారు. ఈ సందర్భంగా పి.వై.ఎల్ పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ మాట్లాడారు. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 24 న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియం లో భారీ ఎత్తున బహిరంగ సభ ను ఏర్పాటు చేసినందున దీనికి ప్రస్తుత,మాజీ విద్యార్థులు మేధావులు తరలిరావాలని తెలిపారు. 24న హైదరాబాద్ లో జరిగే సభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వినయ్, కార్తీక్,కిరణ్,మధు,ప్రసన్న, రాకేష్, పల్లవి,నందిని, వర్శిత, శరత్ చంద్ర, బి.సురేష్ పాల్గొన్నారు.

కుబేర హోటల్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక దాడులు



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని వివేరా హోటల్‌పై ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం సుమన్ కళ్యాణ్ మరియు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి వినియోగదారుడు ఫిర్యాదు మేరకు మంగళవారం ఆకస్మికంగా దాడులు జరిపారు. ఈ హెూటల్ పై షెడ్యూల్ 4 ప్రకారము తనిఖీలు నిర్వహించారు. అపరిశుభ్రత గమనించి నోటీసు ఇచ్చారు. హెూటల్ వంటగదిని, స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. తాజా కూరగాయలను, ఎఫ్ఎస్ఏఐ గుర్తింపు పొందిన నూనె, పప్పులు, పిండి, మొదలగు పదార్థాలన ఎక్స్పైర్ కాకముందే వాడాలన్నారు. ఎక్స్పైర్ లేని కూల్ డ్రింక్స్ ను ధ్వంసం చేశారు. తయారుచేసిన ఆహార పదార్థాలు ఈగలు, దోమలు, బొద్దింకలు పడకుండా శుభ్రంగా ఉంచాలన్నారు. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను వాడకూడదన్నారు. తాజ ఆహార పదార్థాలని ప్రజలకు అందించాలని లేనిచో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వారి దగ్గర నుంచి శాంపిల్స్ సేకరించి హైదరాబాదులోని టెస్టింగ్ ల్యాబ్‌కు పంపించారు. సేకరించిన ఆహార శాంపుల్స్ కల్తీ అని తేలినట్లయితే దాని ఆధారంగా చట్టపరమైన చర్యలు ఉంటాయని ప్రజలకు అందించే ఆహారపదార్థాలు కల్తీ లేకుండా ఆరోగ్యకరంగా ఉండాలని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్ హెచ్చరించారు.

రవీందర్‌ను అభినందించిన కేటీఆర్



నవతెలంగాణ-ఆలేరుటౌన్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్ఫూర్తితో పేద వైద్య విద్యార్థిని చదువుకు అండగా నిలిచిన ఆలేరు మండలం శారాజీపేట గ్రామానికి చెందిన దూడల రవీందర్ గౌడ్ అతని కుమారుడు (ఎన్నారై) దూడల వెంకట్ గౌడ్‌లు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అభినందించారు. వివరాల్లోకి వెళితే వనపర్తి జిల్లా వీపనగండ్ల (మం) కల్వరాలకు (గ్రా) చెందిన బొర్రెల్లి గౌరీ ఎంబిబిఎస్ సీటు సాధించినప్పటికీ , ఫీజు ఇబ్బందులకు సంబంధించి, సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా, స్పందించిన దూడల వెంకట్ గౌడ్ ఎన్నారై , తండ్రి రవీందర్ గౌడ్ ద్వారా, విద్యార్థిని, తల్లితండ్రులకు కేటీఆర్ ద్వారా ఏడాది ఫీజుచెక్కు హైదరాబాద్‌లో కేటీఆర్ నివాసం వద్ద అందజేశారు. విద్యార్థిని చదువుకు అండగా నిలిచిన ఆలేరు గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు దూడల రవీందర్ గౌడ్, ఎన్నారై బిఆర్ఎస్ నాయకులు దూడల వెంకట్ గౌడ్ లను కేటీఆర్, తో పాటు పలువురు అభినందించారు.

గీతకార్మిక సంఘం వార్షికోత్సవాల కరపత్రం విడుదల

నవతెలంగాణ-రామన్నపేట

తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవాల కరపత్రాన్ని మంగళవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈనెల 18న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని రాష్ట్ర కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు తెలిపారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, బీసీ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం రానున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాండ్లపల్లి బాలరాజు, మండల కార్యదర్శి పులి బిక్షం, మండల అధ్యక్షుడు ఎర్ర రవీందర్, బాలగోని నరసింహ, అంతటి సత్తయ్య, భావండ్లపల్లి సత్యం, బోయపల్లి శ్రీశైలం, కూనూరు వెంకటేశం, యాదయ్య గణేశ పాల్గొన్నారు.

యువతకు కవిత రచనా పోటీలు

నవతెలంగాణ-రామన్నపేట

తెలంగాణ సాహితి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో డిగ్రీ, పీజీ విద్యార్థులతో పాటు 25 సంవత్సరాల లోపు గల యువతీ యువకులకు కవితారచన పోటీ నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ఉమ్మడి నల్లగొండ జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, అధ్యక్ష కార్యదర్శులు కుకుడాల గోవర్ధన్, డాక్టర్ మహమ్మద్ హసేన మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ సాహితి దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నేటి యువతరంలో సాహిత్య, సాంస్కృతిక విలువల్ని పెంపొందింపజేయాలనే ఉద్దేశంతో ఈ పోటీలను నిర్వస్తున్నట్లు వారు తెలిపారు. సామాజిక పరిస్థితులు, మానవీయ విలువలు, స్నేహం వంటి అంశాల పైన రాసే కవితలకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. కవితా రచన పోటీలో పాల్గొనేవారు తమ స్వీయ కవితల్ని ఈ నెల 20 లోపు 9848228004 మొబైల్ నెంబర్ కు వాట్సప్ చేయాలని, విజేతలైన వారికి నవంబర్ 3న నల్లగొండలో జరిగే కార్యక్రమంలో బహుమతి ప్రదానం చేస్తామన్నారు.

పేద విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ చెలగాటం

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రు అనిల్ కుమార్
- అద్దె చెల్లించక విద్యార్థులను బయట ఉంచిన పాఠశాల యాజమాన్యం



నవతెలంగాణ-మోత్కూర్

పేద ప్రజల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ మెంబర్ బుర్రు అనిల్ కుమార్ మండిపడ్డారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని బాలుర గురుకుల పాఠశాలల భవనానికి అద్దె చెల్లించకపోవడంతో భవన యాజమాన్యం తాళం వేయడంతో విద్యార్థులు బయిట నిల్చోవడంతో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో ఉన్నటువంటి యస్‌సి గురుకుల అద్దె భవనాలకు రెంటు చెల్లించలేదని పాఠశాలకు తాళం చేసి విద్యార్థులను పాఠశాల ముందు నిల్చోబెట్టడాన్ని ఖండిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటాలు తప్ప ఆచరణలో మాత్రం లేదని, నిత్యం పేద విద్యార్థుల కోసం మా ప్రభుత్వం పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటున్నారే తప్ప ఎక్కడ కూడా ఆచరణలో మాత్రం కనపడుతా లేదన్నారు. దళిత విద్యార్థుల మీద ఎందుకు ఇంత వివక్షత అని అన్నారు కనీసం రెంటు చెల్లించలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందా అన్ని ప్రశ్నించారు తక్షణమే పెండింగులో ఉన్న తొమ్మిది నెలల రెంటు తక్షణమే విడుదల చేసి విద్యార్థులను లోపలికి అనుమతించాలని రాష్ట్ర ప్రభుత్వని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఐటీఐలో నూతన కోర్సులు

- విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
- ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ హరికృష్ణ



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ఐటీఐలో నూతనంగా అందుబాటులోకి వచ్చిన ఆరు నూతన కోర్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి, జనగామ జిల్లాల ఐటీఐ కళాశాల ఇన్‌చార్జ్, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ హరికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పలు విషయాలను వెల్లడించారు. ఐటీఐల పునర్వ్యవస్థీకరణలో భాగంగా.. తమిళనాడు, కర్ణాటకలో విజయవంతమైన టాటా టెక్నాలజీస్ లిమిటెడ్, (టిటిఎల్) ఒప్పందం కుదుర్చుకున్న విధంగా రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ రాష్ట్రంలో ఉన్న ఐటీలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా (ఎటిసి) రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. టిటీఎల్ విధానంలో భాగంగా ప్రస్తుత సంవత్సరంలో నిజాంబాద్, ఖమ్మం, హైదరాబాద్ మల్లేపల్లిలలో కోర్సుల ప్రవేశానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఆన్లైన్ పద్ధతి ద్వారా విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలి. కలిగి ఉన్న సీట్లను, ఇప్పటి వరకు సీట్లను కేటాయించబడని అభ్యర్థుల కొరకు అడ్మిషన్‌లకి, ఆసక్తి కల అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు, ఈ నెల 23 నుండి 28 వరకు http:// iti.telangana.gov.in వెబ్సైటులో వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ఇప్పటికే ఫేజ్ 1, 2, 3లలో నమోదు చేసుకున్న వారు మళ్ళీ నమోదు చేయాల్సిన అవసరం లేదన్నారు. నమోదు చేసుకున్న అభ్యర్థులు తప్పనిసరిగా అప్లికేషన్ ప్రింటెడ్ కాపీతో పాటు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఐటిఐకి వాక్‌ఇన్ అడ్మిషన్స్‌కు హాజరు కావాలన్నారు. ఈ వాక్ ఇన్ అడ్మిషన్స్ అన్ని ప్రభుత్వ/ప్రైవేట్ ఐటిఐలలో ఈనెల 25నుండి 28వరకు సంప్రదించాలి. ఇతర వివరాలకు 9866843920కు సంప్రదించాలని కోరారు.

ఉచితంగా గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు

- జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వి కృష్ణ

నవతెలంగాణ భువనగిరి కలెక్టరేట్

పశు వైద్య, పశుసంవర్ధక శాఖ తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు జిల్లా పశు వైద్య, పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ వి కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రెండో విడత కార్యక్రమాన్ని అక్టోబర్ 15వ తేదీ నుంచి నవంబర్ 14వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 17 మండలాల్లో మొత్తం 45 టీములుగా ఏర్పాటు చేసినట్లు, పశు వివరాలని ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయడం జరుగుతుందని, జిల్లాలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో పేర్కొన్నారు.



రామన్నపేట: పశు, వైద్య పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలములోని ఇంద్రపాలా నగరం గ్రామంలోని ఆవులకు, పశువులకు, గేదెలకు, గ్రామంలోని జగద్గురు శ్రీ ఆది శంకర గోశాలలోని ఆవులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ ఏడి డాక్టర్ కె జ్యోత్స్న, ఏవీఎస్ డాక్టర్ ఇందిరా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ సుభాషిణి, వి ఏ లు భానుచందర్, మౌనిక, ఓఎస్ రాజేందర్, గోపాల మిత్రులు మల్లేష్, సురేష్, మదర్ డైరీ చైర్మన్ సింగన బోయిన సత్యనారాయణ, గోశాల నిర్వాహకులు అఘోర నరసింహస్వామి, రైతులు పాల్గొన్నారు.

ఆలేరు టౌన్: ఆలేరు మండల కేంద్రంలో, మండలంలోని కొలను పాక, శారాజీపేట గ్రామాలలో మంగళవారం ఆవులు, గేదెలకి, గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ చైతన్య , డాక్టర్ నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో టీకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చైతన్య నవీన్ రెడ్డి మాట్లాడుతూ పశువుల పాకలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వి ఎల్ వో శ్రీనివాస్, స్టాఫ్ స్వామి, రమ ,వరలక్ష్మి, నరసింహ శ్రావణ్ ,సుధాకర్ ,గోపి, రైతులు కర్ణాకర్, ఆంజనేయులు, సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.




మంత్రిని కలిసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ని, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారి ప్రసాదం అందజేశారు. ఆలేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులపై చర్చించారు.

పేదలకు పంచిన ఇండ్ల స్థలాల భూమి కబ్జా !



- భూమి కొనుగోలు చేసి.. పట్టాదారు పేరు రద్దు చేయని వైనం
- ఇదే అదునుగా భూమిని ఆక్రమించిన అమ్మకందారులు

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

పేదల ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వం కొనుగోలు చేసి పంపిణీ చేసిన ప్లాట్ల భూమిని కబ్జా చేసిన పట్టించుకునే దిక్కు లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పుట్టపాక గ్రామంలో 1999లో అప్పటి ప్రభుత్వం పేదల ఇండ్ల స్థలాల కోసం సర్వేనెం. 284లో 2.20 ఎకరాల భూమిని మండల రెవిన్యూ అధికారి ఫైల్ నెం.బి/1572/99, రెవిన్యూ డివిజనల్ అధికారి ఫైల్ నెం. సి/2028/99 ప్రకారం భూమిని కొనుగోలు చేసింది. 2006 ఏప్రిల్ 24న 64 మంది పేదలకు ఒక్కొక్కరికి మూడు సెంట్లు చొప్పున పట్టా సర్టిఫికెట్లు అందజేశారు. ఆర్థికంగా వెసులుబాటుకాని కొంతమంది పేదలు ఇండ్ల నిర్మాణం చేసుకోలేదు. భూమిని కొనుగోలు చేసిన అధికారులు పట్టాదారు పేరు రద్దు చేయలేదు. ఖాళీ ప్లాట్లు కనిపించడంతో పాటూ 1బిలో తన పేరే వస్తుండడంతో పట్టాదారు ప్లాట్ల హద్దురాళ్లను తొలగించి పత్తి పంట సాగు చేసినట్లు బాధితుల ఆరోపిస్తున్నారు. రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని మా ప్లాట్ల స్థలాన్ని మాకు ఇప్పించాలని కోరుతున్నారు.

భూమి లబ్ధిదారులకే ఇవ్వాలి : మాజీ ఉపసర్పంచ్, సీపీఐ(ఎం)సీనియర్ నాయకులు దొంతగోని పెద్దులు



ఇండ్ల స్థలంలేని పేదలకు స్థలం ఇప్పించేందుకు ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమిని 2006లో నేను ఉపసర్పంచిగా ఉన్న సమయంలో 64 మంది లబ్ధిదారులకు పట్టా సర్టిఫికెట్లు పంపిణీ చేశాం. రెవెన్యూ అధికారులు పట్టాదారు పేరు తొలగించకపోవడంతో పట్టాదారు ఒకటి భూమిని కబ్జా చేసినారు. పట్టాదారు పేరు తొలగించి లబ్ధిదారులకే భూమి వర్తించే విధంగా చూడాలని అనేకసార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. సర్వే చేయడం వదిలివేయడం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టాదారు పేరు తొలగించి లబ్ధిదారులకే ఆ భూమి వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలి.

పరిశీలన చేస్తున్నాం: తహసీల్దార్ ఎం కృష్ణ



ఇండ్ల స్థలాల భూమిని కబ్జా చేసినట్లు లబ్ధిదారులు ఫిర్యాదు చేశారు. లబ్ధిదారుల ఫిర్యాదు మేరకు పరిశీలన చేస్తున్నాం. ఏ సంవత్సరంలో కొనుగోలు చేశారు. అప్పటి పట్టాదారులు ఎవరు. ఇప్పుడు కబ్జా చేసింది ఎవరు అనేది రికార్డులను పరిశీలిస్తున్నాం. ప్రభుత్వం పట్టాలు ఇచ్చినా లబ్ధిదారులు ఎందుకు కబ్జా కలిగి లేరు. అనేది పరిశీలిస్తున్నాం. అన్ని కోణాలలో పరిశీలన చేశాక చర్యలు తీసుకుంటాం.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | అక్టోబర్ 16, 2024 | www.navatelangana.com

ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన

నవతెలంగాణ-నకిరేకల్

నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్, తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సహకారంతో కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో హెచ్ఐవి,ఎయిడ్స్, సుఖ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అభినవ్ ఆర్ట్స్ అకాడమీ కళాబృందం పల్లె సుద్దులతో కళాజాత కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆఫీసర్ నరసింహస్వామి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధికి మందు లేదని నివారణ ఒక్కటే మార్గమన్నారు. ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదన్నారు. హెచ్ఐవి ద్వారా ఎయిడ్స్ రాకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వై ఆర్ జీకేర్ సంస్థ డిఆర్పి బిక్షమయ్య, నకిరేకల్ క్లస్టర్ లింకు వర్కర్ చెట్టుపల్లి వెంకన్న, కళాబృందం లీడర్ పరమేష్, నాగరాజు, లింగస్వామి, నరసింహ, ప్రవీణ్, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై సర్కార్ నిర్లక్ష్యం వీడాలి

నవతెలంగాణ-దేవరకొండ



మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లపై సర్కార్ నిర్లక్ష్యం విడాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వల్లమల్ల ఆంజనేయులు డిమాండ్ చేశారు.మంగళవారం స్థానికపల్లా పర్వత్ రెడ్డి భవన్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకపోవడంతో నిర్వధికబంధు నిర్వహిస్తున్నట్లు ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యాలు చెబుతున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ సహాయ కార్యదర్శి ఎనిమల్ల సాయి, బొల్లె అరవింద్, అరుణ్, శశి, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

16 నుండి 19 వరకు సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి ఉర్సు ఉత్సవాలు

- ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగవద్దు.
- కలెక్టర్ సి.నారాయణరెడ్డి
- ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి.
- ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్లగొండ పట్టణంలో ఈనెల 16 నుండి 19 వరకు నిర్వహించనున్న సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి ఉర్స్ ఉత్సవాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి ఉర్సు ఉత్సవాలపై మంగళవారం ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి జిల్లా అధికారులతో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సమీక్షించారు. ఉర్సు ఉత్సవాలు గతంలో కంటే ఇంకా బాగా నిర్వహించేలా ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదన్నారు . ఉత్సవాలకు వచ్చే ప్రజలకు అవసరమైన తాగునీరు, శానిటేషన్ వంటి అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. 16న ఉర్సు ఉత్సవాలు ప్రారంభమవుతాయని, 17న గంధం ఊరేగింపు ఉంటుందన్నారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా, శాంతియుతంగా ఉత్సవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉర్సువద్ద తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు.



సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి ఉర్సు ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి
ఎస్పీ శరత్ చంద్ర పవార్

సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి ఉర్సు ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ఇందుకుగాను సంబంధిత అధికారులు అన్ని అంశాలపై సమగ్రంగా చర్చించి ఉత్సవాలను ప్రశాంతంగా, శాంతియుతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉర్సు ఉత్సవాలు జరిగే చోట పార్కింగ్, క్యూ లైన్ల ఏర్పాటు, బ్యారికేడింగ్ వంటివి ఏర్పాటు చేయాలన్నారు. రాత్రి సమయంలో బందోబస్తుకు గార్డును ఏర్పాటు చేస్తామని, ట్రాఫిక్ ను నియంత్రించడం జరుగుతుందని, సీసీ కెమెరాలు సైతం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి .పూర్ణచంద్ర ,అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,ఇన్‌చార్జి ఆర్డీఓ శ్రీదేవి, పలువురు జిల్లా అధికారులు డీఎస్పీ శివరామిరెడ్డి, నల్గొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, పోలీస్, ఇతర అధికారులు ఉన్నారు.

అద్దె చెల్లించాలని
తుంగతుర్తి, మోత్కూరులో గురుకులాల గేట్లకు తాళాలు

- అద్దె చెల్లిస్తేనే తాళం తీస్తా
- తుంగతుర్తి మైనార్టీ గురుకుల పాఠశాల భవనం యజమాని- బత్తుల లాలయ్య
- మోత్కూరులో సోషల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాయ్స్ పాఠశాల గేటుకు తాళం

నవతెలంగాణ-తుంగతుర్తి/ మోత్కూరు



తుంగతుర్తి....

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల గేటుకు, యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సీ బాయ్స్ పాఠశాల భవనాలకు అద్దె చెల్లించడంలేదని ఆయా భవనాల యజమానులు గేట్లకు తాళాలు వేసిన ఘటనలు మంగళవారం చోటు చేసుకున్నాయి. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల ప్రయివేటు భవనంలో నిర్వహిస్తున్నారు. సంవత్సర కాలంగా అద్దె చెల్లించనందున ఇంటి యజమాని మంగళవారం ఉదయం తాళం వేసుకున్నారు. దసరా సెలవులు ముగించుకొని మంగళవారం పాఠశాల విధులకు హాజరయ్యేందుకు వచ్చిన ప్రిన్సిపాల్,ఉపాధ్యాయ బందానికి,సిబ్బందికి తాళాలు వేసి ఉండటంతో అవాక్కయ్యారు.ప్రిన్సిపాల్ ఉమారెడ్డితో పాటు ఇతర సిబ్బందిని పాఠశాల భవన యజమాని లోనికి వెళ్లనివ్వలేదు.దీంతో వారంతా పాఠశాల ముందు రోడ్డుపైనే ఉండాల్సి వచ్చింది.ఈ సందర్భంగా ఇంటి యజమాని బత్తుల లాలయ్య మాట్లాడుతూ గత 12 మాసాలుగా ప్రభుత్వం అద్దె బకాయిలు చెల్లించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి నెల అద్దె చెల్లించాలని పేర్కొంటూ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో అధికారులకు వినతి పత్రాలు ఇచ్చి విసిగిపోవడంతో పాటు చివరకు భవనాలకు తాళాలు వేస్తామని నోటీసులు ఇచ్చామని,అయినా ప్రభుత్వానికి స్పందన లేదని అన్నారు.బకాయిలు చెల్లించిన పిదపనే తాళాలు తీస్తామని స్పష్టం చేశారు.తాము అప్పులతో సతమతమవుతున్నామని అన్నారు.అద్దె చెల్లించకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి స్పష్టమైన హామీ ఇస్తేనే తప్ప తాళాలు తీసే ప్రసక్తి లేదని అన్నారు.

అద్దె చెల్లించడం లేదనిమోత్కూర్ బాయ్స్ గురుకుల పాఠశాల గేటుకు తాళం

దసరా సెలవులు తరువాత ప్రారంభమయ్యే రోజు గేటుకు తాళం వేసి ఉండడంతో కంగుతిన్న విద్యార్థుల తల్లిదండ్రులు

మోత్కూర్ : 9నెలలుగా గురుకుల పాఠశాల భవనానికి అద్దె, చెల్లించడం లేదని, మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్ (టీఎస్ డబ్ల్యూఆర్ఎస్) భవనాలకు యజమానులు పాఠశాల గేట్లకు తాళం వేశారు. దసరా సెలవులు అయిపోవడంతో మంగళవారం పాఠశాల ప్రారభం కావడం తో,ఉదయం 7 గంటలకే పాఠశాల భవన యాజమాని సత్యంగౌడ్, వేణు గోపాల్, పాఠశాల గేట్లకు తాళం వేశారు. ఈ పాఠశాలలో మొత్తం 500 మంది విద్యార్థులు. ఉండడంతో ప్రస్తుతం పోతాయగడ్డ వడ్డెర కాలనీ సమీపంలో ఉన్న భవనం సరిపోకపోవడంతో కొత్త బస్టాండ్ సమీపంలో మరో ప్రయివేటు కాలేజీకి చెందిన భవనాన్ని అద్దెకు తీసుకొని రెండుచోట్ల పాఠశాల నడుపుతున్నారు. చౌగోనిసత్యం భవనంలో 8వ తరగతి నుంచి ఇంటర్ వరకు నిర్వహిస్తుండగా నెలకు రూ.2.10 లక్షల రెంట్ ఇస్తుండగా, వేణుగోపాల్ భవనంలో లో 5వ తరగతి నుంచి 7వ తరగతి వరకు నడుపుతుండగా నెలకు రూ.70 వేలు రెంట్ చెల్లిస్తున్నారు. 2024 ఫిబ్రవరి నుంచి ప్రభుత్వం అద్దె చెల్లించడం లేదని, దీంతో తాము తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గురుకుల విద్యాలయాల ప్రైవేట్ భవన యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో భవనాలకు తాళాలు వేశామని. రెంటు చెల్లింపు విషయంలో రాష్ట్రస్థాయిలో మంత్రులకు, కమిషనర్, జోనల్ ఆఫీసర్, ప్రిన్సిపాళ్లకు వినతిపత్రాలు ఇచ్చినా ఎలాంటి స్పందన లేకపోవడంతో భవనాలకు తాళం వేస్తున్నామని బ్యానర్ రాసి పెట్టారు. పెండింగ్ లో ఉన్న అద్దెచెల్లించిన తర్వాతే తాళాలు తీస్తామని, అసౌకర్యానికి చింతిస్తున్నామని, విద్యార్థుల, తల్లిదండ్రులకు సహకరించాలని ఆ బ్యానర్ లో కోరారు. పాఠశాలకు తాళం వేయడంతో స్టాఫ్, కొంతమంది పిల్లలు వచ్చి స్కూల్ ముందు బయట కూర్చున్నారు. పాఠశాల్ ప్రిన్సిపల్ శారద ఈ విషయాన్ని ఉమ్మడి నల్లగొండ, జనగాం జోనల్ ఆఫీసర్ విద్యారాణి, యాదాద్రి అడిషనల్ కలెక్టర్‌కు చెప్పారు. మండల స్పెషల్ ఆఫీసర్ యాదయ్య, తహసీల్దార్ రాంప్రసాద్, ఎస్ఐ నాగరాజు, ఎంఈవో గోపాల్ రెడ్డి పాఠశాల వద్దకు వచ్చి భవన యజమానితో మాట్లాడినా తాళాలు తీసేది లేదని చెప్పారు. ప్రభుత్వం నుంచి హామీ వస్తేనే బిల్డింగుల తాళాలు తీస్తామని అధికారులకు చెప్పి వెళ్లిపోయారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు కూడా తాళం తీయలేదు.దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు దూర ప్రాంతాల నుంచి తమ పిల్లలను తీసుకువచ్చామని, ఇలా తాళాలు ఉంటే పిల్లల పరిస్థితి ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాల గేటు వద్ద బైటాయించి పరిష్కరించాలని విద్యార్థులతో ఆటలాడుకోవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీంతో మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి పాఠశాల భవనాల యజమానులకు అద్దె త్వరలోనే చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో భవన యజమాని గేటుకు తాళం తీశారు.



మోత్కూరు...

రైల్వేగేట్ అండర్ పాస్ పూర్తికి ఇంకెన్నాళ్లో ?

- నత్తనడకన నిర్మాణ పనులు
- ప్రజలకు తప్పని ఇక్కట్లు
- నిలిచిన దూరప్రాంత ప్రయాణాలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు రైల్వే గేట్ మీదుగా సిద్దిపేట, జనగామ జిల్లాలకు నిత్యం వేలాది వాహనాలు తిరుగుతుంటాయి. రైల్వే గేట్ అండర్ పాస్ పనుల కారణంగా పూర్తిగా ఈ దారి మూసివేయడంతో వేల సంఖ్యలో ప్రయాణికులకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. వేరే మార్గాల గుండా వెళ్లలేక దూరప్రాంత ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. పేరుకు మాత్రమే ఆలేరు నియోజకవర్గ కేంద్రంగా మారింది. ఏ అభివృద్ధి పనులు చూసుకున్నా అర్ధాంతరంగానే ఆగిపోతున్నాయి. పాలకుల నిర్లక్ష్యమా, నిధులు లేమి కారణమా, ఏదైనా కావచ్చు ఏదైతేనేం ప్రజలకు అభివృద్ధి జరిగినప్పుడే అభివృద్ధి జరిగిందంటారు. ఆలేరు రైల్వే గేట్ అండర్ పాస్ నిర్మాణ పనులు ప్రారంభించి ఐదేండ్లు సంవత్సరాల సమయం పూర్తవుతుంది. అప్పటి ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి రైల్వే గేట్ అండర్ పాస్ నిర్మాణ పనులు ఆరు నెలలలోనే పూర్తి చేస్తామని కేంద్ర ప్రభుత్వం నుండి మంజూరు కావాల్సిన నిధులు మంజూర అయ్యాయని, రాష్ట్ర ప్రభుత్వ నిధులు కేటాయించగా టెండర్లు పిలిచారు. శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నిర్మాణ పనులు చేపట్టిన, సంస్థ ద్వార ఆలేరు రైల్వే గేట్ అండర్ పాస్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. రైల్వే లైన్ కింద అండర్ పాస్ నిర్మాణ పనులు వేగవంతంగా జరిగాయి. అండర్పాస్ రఘునాధపురం రోడ్, కొలనుపాక రోడ్డు ఇరువైపులా ఇల్లు కోల్పోతున్న బాధితులకు నష్టపరిహారం చెల్లించడంలోనూ జాప్యం జరిగింది. ఆ తర్వాత జరగాల్సిన రఘునాధపురం రోడ్, కొలనుపాక రోడ్ వైపు ఇరువైపుల, మెయిన్ రోడ్‌కి ఇరువైపులా నిర్మాణ పనులు జరగాల్సి ఉంది. నాలుగు సంవత్సరాలు పూర్తయినా నిర్మాణ పనులు మాత్రం పూర్తికాలేదు. తిరిగి 2023 సంవత్సరం చివరి అంకంలో అసెంబ్లీ ఎన్నికలు రానే వచ్చాయి. నియోజకవర్గ కేంద్ర అభివృద్ధికి బిఆర్ఎస్ పాలనలో పట్టించుకోలేదని, ఆలేరు నియోజకవర్గ కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, అనేక హామీలు ఇస్తూ, రైల్వే గేట్ అండర్ పాస్ నిర్మాణ పనులు కుర్చీ వేసుకొని పూర్తి చేయిస్తానని, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల అయిలయ్య ప్రజలను ప్రచారంలో కోరుతు స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా గెలిచాక అన్నట్టుగానే కొలనుపాక రోడ్డు వైపు నిర్మాణ పనులు ప్రారంభించారు. పనులు రెండు మూడు నెలల పాటు సజావుగా సాగినప్పటికీ, తిరిగి నిలిచిపోయాయి. పూర్తి కాకపోవడంతో ప్రజల పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిలా ఆగమ్య గోచారంగా కనబడుతుంది. దసరా, సదుల బతుకమ్మ పండుగలు రావడంతో పట్టణంలో పాత ఊరు అవతల వైపు ఉన్న ప్రజలు నూతన వస్త్రాలు, పండగ సందర్భంగా కిరాణా ఇతర సామాన్లు, ఏ వస్తువు కొనాలన్నా మెయిన్ రోడ్డు వైపు రావాల్సిందే.

లతీఫ్ షా ఉర్సు ఉత్సవాలు జరిపే హక్కు మాకే ఉంది

- విలేకరుల సమావేశంలో లతీఫ్ షా దర్గా ముతవల్లిలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలోని లతీఫ్ షా ఉర్సు ఉత్సవాలను జరిపే హక్కు తమకే ఉందని సయ్యద్ హజరత్ లతీపుల్లాషా దర్గా ముతవల్లిలు సల్మాన్ ఖాద్రి, సమీవుల్లా ఖాద్రిలు తెలిపారు. మంగళవారం వారు దర్గా ప్రాంతంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సంవత్సరం ఉర్సు ఉత్సవాలను వక్ఫ్‌బోర్డ్ ఆ ధ్వర్యంలో చేస్తామంటూ సోషల్ మీడియాలో వార్తలు చక్కెరలు కొడుతున్నాయన్నారు. బోర్డు ఇప్పటివరకు తమకు ఎలాంటి ప్రకటన పంపలేదని నోటీసులు కూడా జారీ చేయలేదని అన్నారు. 400ఏండ్ల నుండి తమ పూర్వీకులు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. తమ వంశం ఆధ్వర్యంలో నిర్వహించే ఉరుసు ఉత్సవాలకు మంచి ఆదరణ ఇప్పటివరకు లభించిందన్నారు. తమను భయపెట్టడానికి కొంతమంది కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఈ నెల 17వ తేదీ నుండి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయని అన్నారు. భక్తులంతా కూడా ముతవల్లిలా ఆధ్వర్యంలోనే ఉర్సు ఉత్సవాలు జరగాలని కోరుకుంటున్నారు. ఈ సమావేశంలో దర్గా మూత వల్లీలు రషీద్ సాబ్, ఒబేదుల్లా ఖాద్రి లు పాల్గొన్నారు.

పొట్టిమర్రి వాగు వద్ద పడిన గండి

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని పొట్టిమర్రివాగు వద్ద గండి పడడంతో మంగళవారం మధ్యాహ్నం గంటపాటు రాకపోకలకు ఇబ్బంది అయింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్య, మండల యువజన సంఘం అధ్యక్షులు ఇంజ నరేష్, యువజన సంఘం సీనియర్ నాయకులు బల్ల యాదేశ్, అనుచర బృందం హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై నాగుల ఉపేందర్‌యాదవ్ వాహనాలను దారి మళ్ళించారు. నమిల క్రాస్ రోడ్డు వద్ద పొట్టిమర్రి చౌరస్తా వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి తగు జాగ్రత్తలు తీసుకున్నారు. వాగు వద్ద పడిన గుంతను పూడ్చేందుకు అవసరమైన జేసీబీ, ట్రాక్టర్, మట్టి బండరాళ్లను పెంటయ్యగౌడ్ బృందం తెప్పించారు. సొంత ఖర్చులతో గండిని పోడ్చారు. గండిని పూడ్చిన వారి బృందానికి ప్రజలు ప్రయాణికులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

ఆర్థిక ఇబ్బందులుతో వ్యక్తి ఆత్మహత్య !

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ఆర్థిక ఇబ్బందులు, కడుపు నొప్పి భరించలేక ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పురపాలక కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. చెక్క యాదయ్య వయస్సు(60) తన భార్య చెక్క హంసమ్మతో కలిసి పోచంపల్లిలోని గాంధీనగర్ కాలనీలో వంగూరి లక్ష్మయ్య ఇంట్లో కిరాయికి నివసిస్తున్నారు. ఇద్దరు కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. గత రెండు నెలలుగా యాదయ్య కడుపునొప్పితో బాధపడుతున్నాడు. మంగళవారం ఉదయము చెక్క హంసమ్మ పనికి వెళ్లి మధ్యాహ్నము ఇంటికి వచ్చి చూసే సరికి యాదయ్య ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన భర్త ఆర్థిక ఇబ్బందులతో కడుపునొప్పి భరించలేక ఆత్మహత్య చేసుకున్నాడని భావించారు. మృతుడి భార్య చెక్క హంసమ్మ పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

మండలంలో పాఠశాలల తనిఖీ

నవతెలంగాణ-మోటకొండూర్

మండలంలోని ముత్తిరెడ్డి గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాలను యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ మంగళవారం సందర్శించారు. అన్ని తరగతిలు తిరుగుతూ నేరుగా విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యాబోధన పట్ల ఉపాధ్యాయులు తీసుకోవలసిన మెలకువలు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా అందించి ఆహారాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎక్కువ మంది చేరేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ గఫర్, ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ రజిత ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

నవతెలంగాణ-రాజాపేట

గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం మంగళవారం సింగారం గ్రామంలో పశు వైద్య సహాయ సంచాలకులు గోపిరెడ్డి ప్రారంభించారు. రైతులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల ప్రాముఖ్యత, వ్యాధికి సంబంధించిన లక్షణాలు, వ్యాధి రాకుండా రైతులు పశువులకు గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి ఎం చంద్రారెడ్డి, పశు వైద్య సహాయకులు, జి అశోక్, గోపాలమిత్రలు ఎస్ బాలకిషన్, బి రామచందర్ పాల్గొన్నారు.

ఫీజు బకాయిలు విడుదల చేయాలి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

తెలంగాణ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలను చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రయివేటు డిగ్రీ, పీజీ కళాశాల బందును నిర్వహిస్తూ రెండవ రోజు తెలంగాణ కళాశాలల యాజమాన్యాల అసోసియేట్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిక్క ప్రభాకర్ గౌడ్ సింగన బోయినమల్లేశం, దరిపల్లి ప్రవీణ్ ,మణిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున రావాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం కర్తాల శ్రీనివాస్, ఎల్లేష్ ,రమేష్, సంతోష్, వెంకన్న, నవీన్ ,బాలేశ్వర్, వెంకటరమణ, నల్లమాస రాజు, శ్రవణ్ కుమార్, పూల్చంద్, దీపిక, శిరీష పాల్గొన్నారు.

పెండింగ్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలి

నవతెలంగాణ-చౌటుప్పల్



పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్పులు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలచేయాలని డిమాండ్‌చేస్తూ తెలంగాణ ప్రయివేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్య సంఘం పిలుపుమేరకు మంగళవారం సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని జాతీయ రహదారిపై విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, ఆర్డీఓ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా టీపీడీపీఎంఎంజి యూనివర్శిటీ అసోసియేట్ ప్రెసిడెంట్ బత్తుల శంకర్ మాట్లాడారు. మూడు సంవత్సరాలుగా మండలవ్యాప్తంగా టోకెన్స్ వచ్చినవి 2.60 కోట్లు మాత్రమేనని, పెండింగ్‌లో ఉన్న 70 లక్షలు అయితే రాష్ట్రవ్యాప్తంగా 4300 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్ పెడితే అప్పటి ప్రతిపక్ష నాయకుడైన రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదలచేసి ప్రయివేట్ కళాశాలలను ఆదుకుంటామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా ఫలితం లేదన్నారు. అందులో భాగంగానే ధర్నా నిర్వహించినట్టు తెలిపారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గాయత్రి కళాశాల కరస్పాండెంట్ భీమిడి సుభాశ్‌రెడ్డి, నలంద డిగ్రీ, మాతృశ్రీ డిగ్రీ కళాశాలల కరస్పాండెంట్లు వల్లమల్ల రాజశేఖర్, శ్రీనివాస్, ప్రిన్సిపాళ్లు విష్ణుకుమార్, మహేందర్‌రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు. ధర్నాకు బీఆర్‌టీయు జిల్లా నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, బాలరాజు, ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ నాయకులు పల్లె శివకుమార్, కొండూరు వెంకటేశ్, ఒకేషనల్ కళాశాలల ప్రిన్సిపాల్ గంగాపురం జంగయ్య, సిలివేరు శ్రీనివాస్ సంఘీభావం తెలిపారు.

నేడు మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-నిడమనూరు

మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మండల కేంద్రం లోని బాలాజీ గార్డెన్ ఫాంక్షన్ హాల్లో యడవల్లి రంగశాయి రెడ్డి ఆధ్వర్యంలో జరగనున్న ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సినిమాటోగ్రాఫి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తో పాటు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి స్థానిక శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి హాజరు కానున్నారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖల సమన్వయం లో చైర్మెన్ గా అంకతి సత్యం వైస్ చైర్మెన్‌గా బూసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్ లుగా మన్నెం శంకర్ పాల్వాయి చంద్రశేఖర్ రెడ్డి మెండే వెంకటేశ్వర్లు వంగాల అనిల్ రెడ్డి సపావత్ శ్రీను యాకుబ్ అలీ పొలాగాని పరశురామ్ అనుముల మంజుల కూరపాటి సైదులు గంగుల వెంకయ్య రేపాల మధుసూదన్ అశోక్‌లు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్నికాంగ్రెస్ శ్రేణులు విజయవంతం చేయాలని మార్కెట్ కమిటీ చైర్మెన్ అంకతి సత్యం కోరారు.

మిషన్ భగీరథ మంచినీరు ఒక రోజు బంద్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి జిల్లా ప్రజలకి నీటి సరఫరాలో భాగంగా తుర్కపల్లి జీఎల్‌బిఆర్ ట్యాంకు నుండి భువనగిరి మండలానికి వచ్చే పైపులైను మరమ్మత్తుల కారణంగా తాగు నీటిని ఈ నెల 16వ తేదీ నుంచి 17వ తేదీ వరకు నిలిపివేయడం జరిగిందని మిషన్ భగీరథ భువనగిరి డివిజన్ కార్య నిర్వహణ ఇంజనీర్ కరుణాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో భువనగిరి, ఆత్మకూర్, బీబీనగర్, మోటకొండూర్, వలిగొండ, రామన్నపేట, పోచంపల్లి మండలాలలో గోదావరి నుండి వచ్చే మంచి నీటి సరఫరా చేయలేక పోతున్నామన్నారు.

రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-కేతపల్లి



ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు తమ ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం ఇవ్వనున్నామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం మండలంలోని కొర్లపాహడ్, కొత్తపేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్లాల వద్ద నిల్వ ఉండకుండా వరి ధాన్యం వెంటనే కోనుగోలు చేయాలని ఆదేశించారు అని చెప్పారు.వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలనీ అధికారులను ఆదేశించారు.వరి మద్దతు ధర ఏ గ్రేడ్ రకం ? 2320, బి గ్రేడ్ రకం ఐతే ?2300, సన్న దాన్యాలకైతే ?500 అధికంగా బోనస్ ఇవ్వడం జరుగుతుందనీ అన్నారు. ఎన్నికలో ఇచ్చిన హామీ మేరకు రేషన్ కార్డులు ద్వారా సన్న బియ్యం ఇవ్వడం జరుగు తుందని తెలిపారు. కోనుగోలు సెంటర్ లను ప్రతి రోజు అధికారులు, ప్రజాప్రతినిధులు తనిఖీ చేస్తారు అని అన్నారు. ఎక్కడ ఏ సెంటర్ లో కూడా రైతులను ఇబ్బందులు గురి కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మెన్ బోళ్ల వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కంప సటి శ్రీనివాస్ యాదవ్ , మాజీ ఎంపీపీలు పెరుమాళ శేఖర్, గుత్త మంజుల మాజీ ఎంపీటీసీ సభ్యులు బొజ్జ సుందర్, పీఏసీఎస్ డైరెక్టర్ పలనాటి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుత్తా మాధవరెడ్డి, పల్నాటి గోవర్ధన్ రెడ్డి, జటంగి వెంకట నరసయ్య యాదవ్ గార్లపాటి రవీందర్ రెడ్డి ,అలుగుబెల్లి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

కాల్వల పరిశీలనకు కదలిన రైతు బృందం

నవతెలంగాణ-రాజాపేట



రాజపేట మండలానికి 15వ ప్యాకేజీ ద్వారా సాగునీరు అందించే కాల్వలను మూడు నెలల్లో పూర్తి చేయిస్తానని, అవసరమైతే సొంత నిధులు వెచ్చించనున్నట్లు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చెప్పడంతో పాటు కాల్వల పరిశీలన కోసం ఐబీ అధికారులను మంగళవారం పంపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు 15వ ప్యాకేజీ ద్వారా రాజపేట మండలానికి ఆలేరు నియోజకవర్గంలోని పలు గ్రామాలకు సాగునీరు అందించే కాల్వల నిర్వహణ కోసం మంగళవారం రైతాంగం ప్రత్యేక బృందంగా ఏర్పడి పరిశీలన చేశారు. మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గౌటె లక్ష్మణ్ ఆధ్వర్యంలో రాజాపేట పుట్టగూడెం, పాముకుంట కుర్రారం, నర్సాపురం తదితర గ్రామాల రైతులు 15వ ప్యాకేజీ కాల్వ ఏర్పాటు కోసం సుమారు ఐదు గంటల పాటు కాలినడకన వెళ్లి పరిశీలించారు. సంబంధిత ఐబి డీఈ రూప్ల నాయక్ ఆధ్వర్యంలో ముగ్గురు ఏఈలు పలువురు సబ్ ఇంజనీర్ల బృందం రైతంగం వెంట 15వ ప్యాకేజీ కాల్వ పరిశీలన చేశారు. పూర్తి నివేదికను ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు అందించనున్నట్లు గౌటి లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌటే లక్ష్మణ్, కాకర్ల ఉపేందర్, కుమ్మరి లక్ష్మణ్, దాచేపల్లి శ్రీనివాసులు, రంగ సరేష్, రాంజీ, ఎర్ర గోకుల జస్వంత్, అంకతి వెంకటేశం, అంకతి రమేష్, కుమ్మరి పుల్లయ్య, రాంజీ నాయక్, దిడ్డి సత్యనారాయణ, ఎర్రగుంట సునీల్, నర్సింలు, బూత్కూరు నర్సిరెడ్డి, అంకతి బాలయ్య పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు. అవసరమైతే సొంత నిధులు వెచ్చించి కాల్వల ద్వారా రాజపేట మండలానికి, గొలుసు కట్టు చెరువులకు నీరు అందిస్తానని బీర్ల ఐలయ్య హామీ ఇవ్వడం పట్ల రైతాంగం సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

- తెలంగాణకల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న

నవతెలంగాణ-చండూరు



ఈ నెల 18న బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కేజీ కేఎస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాడి 10 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో కల్లుగీత కార్మిక సంఘం పదేండ్ల ప్రయాణం పేరుతో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సుకు నల్లగొండజిల్లా నుండి కల్లు గీత కార్మికులు నాయకులు పెద్ద సంఖ్యలో జయప్రదం చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండవెంకన్న పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం 67 వ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించకపోవడం కేటాయించిన నిధులు ఖర్చు చేయకపోవడం వల్ల గీత కార్మికుల జీవితాలలో ఎలాంటి మార్పు లేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది మాసాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ప్రభుత్వం కల్లు గీత కార్మికుల సంక్షేమానికి అధిక నిధులు కేటా యించాలని ప్రభు త్వాన్ని కోరారు. గీత కార్మికు లందరికీ మోటార్ బైక్ ఇవ్వాలని. గీత కార్మికులు సహజ మరణం పొందిన ఎక్స్ గ్రేషియా వచ్చే విధంగా గీతన్న బీమా పథకాన్ని అమలు చేయాలని. ప్రతి గీత కార్మికుల కుటుంబానికి రెండు లక్షల రూపాయల సబ్సిడీ రుణం ఇవ్వా లన్నారు. ఎక్స్‌గ్రేషియా పదిలక్షలకు పెంచాలని 18 డిమాండ్లతో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు జిల్లా నుండి అధిక సంఖ్యలో గీత కార్మికులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, కేవీపీఎస్ జిల్లా నాయకులు రవీందర్, కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు చెనగోనికిరణ్, బొమ్మర గోని కిరణ్, ఖమ్మంపాటి యాదయ్య, బొమ్మర గోని కృష్ణయ్య, బిక్షం, చేనగొని పెంటయ్య, బోయపల్లి రోశయ్య, అంజయ్య, శ్రీను, వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | అక్టోబర్ 16 , 2024 | www.navatelangana.com

67 వ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ- మిర్యాలగూడ

ఈనెల 18న హైదరాబాదులో జరిగే కల్లుగీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం మండలంలోని తక్కెలపాడు గ్రామంలో ఆ సంఘం కరపత్రాలను ఆవిష్కరించారు



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం ఏర్పడి 67 సంవత్సరాలు అవుతుందని ఇప్పటివరకు చేసిన ఉద్యమాలు సాధించిన ఫలితాలను గుర్తు చేసుకుంటూ వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని, సేఫ్టీ మేకులు పూర్తి చేసే వారందరికీ ఉచితంగా ఇవ్వాలన్నారు. సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వార్షికోత్సవాలను కలుగీత కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు చౌగాని వెంకన్న, గుండు నాగయ్య గబ్బిల సోమయ్య, నరసింగుల సోమయ్య, జి. శ్రీనివాస్, అంతయ్య, భాస్కర్, బ్రహ్మచారి, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల అద్దె చెల్లించాలి

నవతెలంగాణ-దేవరకొండ

గురుకుల భవనాలకు అద్దె చెల్లించాలని టీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాలేజీల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకపోవడం తో చదువు పక్కనపెట్టి విద్యార్థులు, కాలేజీ యాజమాన్యాలు రోడ్లపై ధర్నాలు చేసే దుస్థితి తెచ్చారన్నారు. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాట మాడుతుందని ఆరోపించారు. ఈ సమావేశంలో బిఆర్ ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ,పొట్ట మధు,మైనంపల్లి ప్రవీణ్, జమీర్బాబా,వెంకటేష్,కొండల్,తదితరులు ఉన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

శాలిగౌరారం : మండలంలోని వల్లాల మోడల్ స్కూల్లో ఖాళీగా ఉన్న కెమిస్ట్రీ, ఫిజిక్స్ పోస్టులకు తాత్కాలిక ప్రాతిపదికన పనిచేయుటకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంబంధిత సబ్జెక్టులు బోధించుటకు పీజీ, బీఈడీ ట్రైనింగ్ పూర్తిచేసి ఉండాలన్నారు. అభ్యర్థులు శుక్రవారం వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 19 తేదీ నాడు డెమో ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

ప్రజా పాలన.. కొలువుల జాతర

- ఉపాధ్యా కౌన్సిలింగ్ ప్రారంభం
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో11 55 మందికి ఆర్డర్లు అందజేత
- తాత్కాలికంగా వాయిదా పడింది.. లేదు రండి రండి.. విద్యాశాఖ ఉద్యోగుల హడావిడి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఉపాధ్యాయ నియమకాల్లో భాగంగా నిర్వహించిన డీఎస్సీలో ప్రతిభ కనబరిచిన వారికి ఈ నెల 9న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు పొందిన ఉపాధ్యాయులు మంగళవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. పాఠశాల ఖాళీలను బట్టి ప్రభుత్వ పంచాయతీ రాజ్ పాఠశాలలో ఎస్జి టి, స్కూల్ అసిస్టెంట్ పాఠశాల కేటాయింపు పత్రాలను విద్యాశాఖ అధికారులు మంగళవారం రాత్రి వరకు అందజేశారు. నల్లగొండలో 535 మందికి, భువనగిరి,యాదాద్రి జిల్లాలో 252 మందికి, సూర్యాపేట జిల్లాలో 368 మందికి ఆర్డర్లు అందజేశారు.



తాత్కాలికంగా వాయిదా పడింది.. లేదు రండి రండి.. విద్యాశాఖ ఉద్యోగుల హడావిడి..

దసరా సెలవులు అనంతరం ప్రభుత్వ పాఠశాలకు నూతన ఉపాధ్యాయులను నియమిస్తామని ప్రభుత్వం ప్రకటించి నిబంధనలకు అనుగుణంగా మాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా ఉమ్మడి జిల్లాలో పాఠశాలలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తూ ఆయా పాఠశాలల కేటాయిస్తూ ఉత్తర్వులు అంద చేయాల్సి ఉండగా సాంకేతిక కారణాలవల్ల కౌన్సిలింగ్ వాయిదా పడిందని నియమకమైన అభ్యర్థులు మంగళవారం కౌన్సిలింగ్‌కు రావద్దని ఆయా అభ్యర్థులకు ఫోన్లో ద్వారా సమాచారం ఇచ్చారు. మధ్యాహ్నం వరకు రాష్ట్ర స్థాయి నుంచి ఉత్తర్వులు అందాయి, కౌన్సిలింగ్‌కు రండి అంటూ మళ్లీ ఫోన్లు చేశారు. దీంతో సుధీర ప్రాంతాల్లో ఉన్న అభ్యర్థులు మొదట కౌన్సిలింగ్ జరిగే ప్రాంతాలకు చేరుకొని కౌన్సిలింగ్ వాయిదా పడింది అంటూ ప్రకటించగానే వెను తిరిగిన వారు కౌన్సిలింగ్ కోసం తిరిగి మళ్లీ రావాల్సి పరిస్థితి ఏర్పడింది. సాయంత్రం వరకు పాఠశాలల్లో ఉన్న ఖాళీల వివరాలను మండల విద్యాధికారులతో కసరత్తు చేసి రాత్రి సమయంలో కౌన్సిలింగ్ ను ప్రారంభించారు. అర్ధరాత్రి వరకు కౌన్సిలింగ్ కొనసాగింది.

గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

నవతెలంగాణ-చండూరు

గంజాయి నిర్మూలనకోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్ఐ వెంకన్న కోరారు. మంగళవారం స్థానిక చౌరస్తా ఎస్పీ ఆదేశాల మేరకు మిషన్ పరివర్తన్ లో భాగంగా గంజాయి నిర్మూలన పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది మాట్లాడుతూ యువతను మత్తులో ముంచి చిత్తు చేసే గంజాయి, డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వేయాలన్నారు. మత్తు సకల అనర్థాలకు, అరాచకాలకు, హత్యలకు ప్రేరణ కలిగిస్తాయన్నారు. గంజాయిని తరిమికొట్టేది మన చేతుల్లోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్,సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

అసౌకర్యాల స్వాగతం

- ఉపాధ్యాయ కౌన్సిలింగ్ లో కనిపించని కనీస సౌకర్యాలు
- కనిపించని లైట్లు.. టెంట్లు, చైర్స్‌కరువైన తాగునీరు.. తిరగని ఫ్యాన్లు
- విద్యాశాఖ అధికారులపై వెల్లువెత్తిన విమర్శలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

డీఎస్సీ 2024లో ఎంపికైన నూతన ఉపాధ్యాయులకు మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని డైట్ పాఠశాలలో నిర్వహించిన కౌన్సిలింగ్ లో అసౌకర్యాలు స్వాగతం పలికాయి. ఈ కౌన్సిలింగ్ కు ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు ఆంధ్ర రాష్ట్రానికి చెందిన వైజాగ్, కాకినాడ తదితర సుధీర ప్రాంతాల నుండి అభ్యర్థులు హాజరయ్యారు. అయితే విద్యాశాఖ అధికారులు కౌన్సిలింగ్‌కు కావాల్సిన కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలం చెందారని నూతన ఉపాధ్యాయులతో పాటు అక్కడికి వచ్చిన పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆరోపించారు. కావలసిన కౌంటర్లు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. సరైన లైటింగ్ ఏర్పాటు చేయకపోవడంతో చీకట్లోనే కూర్చోవాల్సి వచ్చిందని ఆవేదన చెందారు. తాగడానికి మంచినీరు కూడా కరువైందని పేర్కొన్నారు. కౌన్సిలింగ్ నిర్వహించే హాల్లో లైటింగ్ ఉన్నప్పటికీ హాల్ మొత్తంలో ఒకటి, రెండు మినహా మిగతా ఫ్యాన్‌లు తిరగక పోవడంతో ఉదయం నుండి రాత్రి వరకు అక్కడే ఉన్న నూతన ఉపాధ్యాయులు, వారి వెంట వచ్చిన సహాయకులు ఉక్కపోతతో సతమతమయ్యారు. కౌన్సిలింగ్ హాల్స్ మినహాయించి చుట్టూ చీకటిగా ఉండడంతో ఎక్కడినుండి ఏ పాము, ఏ తేలు వస్తుందోనని భయంతో అక్కడే కూర్చుండిపోయి దోమలతో కుస్తీపడ్డారు. అసౌకర్యాల నడుమ నిర్వహిస్తున్న కౌన్సిలింగ్ జిల్లా ఉన్నత స్థాయి అధికారులకు కూడా కనిపించడం లేదా అని మండిపడ్డారు. కౌన్సిలింగ్ సరిగా నిర్వహించని డిఇఓ రేపటినుండి ఉపాధ్యాయులను ఎలా పర్యవేక్షిస్తారని అక్కడికి వచ్చిన పలువురు ప్రశ్నిస్తున్నారు.



SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA
FILE No. A.A/CF/No./MNL/NLG: 102 OF 2024

BETWEEN:
M/s. SHRIRAM CHITS (INDIA) PVT LTD, Nalgonda Branch, Represented by its Jr.Manager (Legal),M.Nagi Reddy S/o. M.Srinivasa Reddy, Age about 38 years, R/o. Nalgonda Town and District. ......DISPUTANT

AND

1) Kumbham Shekhar Goud, S/o. Narsimha, DOB: 20-10-1987,Occ: Director, O/o.Vaagdevi Womens Degree College, Devarakonda (Vi and M), Nalgonda (Dist) - 508248. R/o. H.No: 6-45, BC Colony, Kondamalle Pally(Vi and M), Nalgonda (Dist) - 508243
2) Pasnuri Naveen, S/o. Yadaiah, DOB: 28-07-1994 Occ: A.E, O/o. TS GENCO, Paloncha,Bhadradri Kothagudem Dist - 507115, Emp Id. No: 01078459. R/o. H.No. 1-67, Sulthanpur, Gurrampode(M), Nalgonda (Dist) - 508257.
3) Varthya Chandar Singh, S/o. Hemla Naik, DOB: 01-01-1987, Occ: Sub Inspector, Emp Id No. 2609851, O/o. P.S Narayanaguda, Hyderabad - 500029, R/o. H-No. 14-73/1, Saroor Nagar, P & T Colony, Rangareddy Dist - 500060.
4) Jakinala Palli Ashok, S/o. Venkata Chary, DOB: 21-08-1995, Occ: Artisan Gr- II Operator, Emp Id. No. 05110823, O/o. TSSPDCL, 33/11 KVSS Nerredugommu (Vi), Chandampet (M), Nalgonda Dist - 508248. R/o. H-No. 1-267, Nerredugommu(vi), Chandampeta(M), Nalgonda (dist)-508248.
....Defendants/Opponents/Respondents.

Where as the above named Disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription U/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series NMS 3 (69003) Ticket No. 36 which was sanctioned bearing previous sanction order No. NG200220P033 and date on 20.02.2020to be examined under the provisions of Section 64 of Chit Funds Act 1982.
As on the date of filing disputed Claim is Rs.4,10,757-00
You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Registrar Office Municipal Complex Nalgonda Town and District. In person duly on Dt. 30-10-2024, At 11.00 A.M., in the show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT. DISTRICT REGISTRAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA
FILE No. A.A/CF/No: /MNL/NLG: 95 OF 2024

BETWEEN:
M/s. SHRIRAM CHITS (INDIA) PVT LTD, Nalgonda Branch, Represented by its Jr.Manager (Legal),M.Nagi Reddy S/o. M.Srinivasa Reddy, Age about 38 years, R/o. Nalgonda Town and District. .....DISPUTANT

AND

1) Arshia Lubna, W/o. Md Abed Abdul Waheed, DOB: 01-08-1997,Occ: Business, O/o: AF Furniture Shop at Hyderabad. R/o. H. No: 16-9-98/1, Old Malakpet, Shankar Nagar, Hyderabad-500036.
2) Mohammed Apsar, S/o. Gulam Rasool, DOB: 09-02-1967 Occ: Veternary Live Stock Officer, Emp ID: 1937684, O/o: Veterinary Dispensary, Kompally (Vi), Munugode (M), Nalgonda Dist. R/o. H.No: 4-7-176/1, Rahman Bagh, Opp Rythu Bazar, Nalgonda Town and Dist-508001.
3) Mohammed Akthar Hussain, S/o. Afzal Hussain Mohammed,DOB: 15-10-1966, Occ: Lineman, Emp ID: 01074198, O/o: TSSPDCL, G.B. Pally (Vi), Devarakonda (M), Nalgonda Dist. R/o. H.No: 3-83, Timmanna Gudem (Vi), Kanagal (M), Nalgonda -508255.
4) Ashamalla Saidulu, S/o. Chennaiah, DOB: 10-04-1977, Occ: Fisherman, Emp ID: 1903797, O/o: District Fisheries office, Nalgonda Town and Dist. R/o. H.No. 2-1-168/7/1/B, Mutyalamma Bazar, Suryapeta town and dist.- 508213
5) Abed Abdul Wahed Mohammed, S/o. Abdul Raheem, DOB: 06-09-1986, Occ: Private Employee, O/o: JC Brothers Shopping Mall, Hyderabad. R/o. H-No. 4-7-204/A, Rahaman bagh, Nalgonda town and dist.508001.
....Defendants/Opponents/Respondents.

Where as the above named Disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription U/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series NLC 31 Ticket No. 15 which was sanctioned bearing previous sanction order No. NG200220P032 and date on 20.02.2020 to be examined under the provisions of Section 64 of Chit Funds Act 1982.
As on the date of filing disputed Claim is Rs.1,46,070-00
You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Registrar Office Municipal Complex Nalgonda Town and District. In person duly on Dt. 30-10-2024 At 11.00 A.M., in the show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT. DISTRICT REGISTRAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA
FILE No. A.A/CF/No./MNL/NLG: 103 OF 2024

BETWEEN:
M/s. SHRIRAM CHITS (INDIA) PVT LTD, Nalgonda Branch, Represented by its Jr.Manager (Legal),M.Nagi Reddy S/o. M.Srinivasa Reddy, Age about 38 years, R/o. Nalgonda Town and District. .....DISPUTANT

AND

1) Srinivasa Chary Malloju, S/o. Kanthaiah , DOB: 10-12-1973,Occ: Sri Laxmi Kiranam & General Stores, Nalgonda town and dist - 508001, R/o. H.No: 12-155/7/15/1, Srinivasa Nagar, Behind Perika Hostel, kodad(Vi and M), Suryapeta (dist)-508206.
2) Perumallapalli Manemma, D/o. Venkateswarlu, DOB: 01-01-1980 Occ: F.N.O, Emp Id No: 1959518, O/o: Community Health Center, Kodad (Vi and M), Suryapet Dist - 508206, R/o. H-No. 1-384, Narsimhulagudem (Vi), Munagala (M), Post Repala Nalgonda (dist)-508213.
3) Puli Ram Babu, S/o. Mattaiah, DOB: 10-06-1994, Occ: ALM, Emp Id No. 01078989, O/o. TSSPDCL, Miryala guda Rural, Nalgonda (dist) - 508207. R/o. H No.2-42/1 BC Colony, Mattam palle (M), Yatavakilla, Suryapeta (dist).508204.
4)Tirumalasetti Kranthi, S/o. Krishna Mohan, DOB: 14-01-1986, Occ: Business, O/o: Chandamama Bakery, Huzurnagar road, Kodad (Vi and M), Suryapet (dist) - 508206, R/o. H.No. 188/A/1, Huzurnagar Road, Kodad (Vi and M), suryapet Dist-508206.
....Defendants/Opponents/Respondents.

Whereas the above named Disputant has made an application for reference of the dispute with regard to non-payment of subscription U/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series NLY 15 (50015) Ticket No. 44 which was sanctioned bearing previous sanction order No. NG141020P153 and date on 14.10.2020 to be examined under the provisions of Section 64 of Chit Funds Act 1982.
As on the date of filing disputed Claim is Rs.1,19,912-00
You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Registrar Office Municipal Complex Nalgonda Town and District. In person duly on Dt. 30-10-2024, At 11.00 A.M., in the show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT. DISTRICT REGISTRAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA AT NALGONDA
FILE No. A.A/CF/No./MNL/NLG: 98 OF 2024

BETWEEN:
M/s. SHRIRAM CHITS (INDIA) PVT LTD, Nalgonda Branch, Represented by its Jr.Manager (Legal),M.Nagi Reddy S/o. M.Srinivasa Reddy, Age about 38 years, R/o. Nalgonda Town and District. ......DISPUTANT

AND

1) Peddi Bhavyasri, D/o. Peddi Srinivas, DOB: 27-04-1998,Occ:Senior Analyst, Emp Id No: 902056, R1 RCM Global Pvt Ltd, Hyderabad, R/o. H.No: 8-1-360, KranthiNagar colony, Nalgonda town and dist - 508001.
2)Peddi Srinivas, S/o. Lingaiah, DOB: 20-05-1971, Occ: Senior Asst. Emp Id No: 01071057, TSSPDCL, AAO/ERO, Nakerekal (Vi and M), Nalgonda (dist). R/o. H.No: 8-1-360, Kranthinagar colony, Nalgonda town and dist.-508001.
3)Pabbu Anoop,S/o. Satyanarayana, DOB: 22-06-1991, Occ: Jr.Accountant, Emp Id No: 2900290, O/o: Sub Treasury Office, Mothkur(Vi and M), Yadadri, Bhongiri(dist). R/o. H.No:8-1-168, Gollaguda, Nalgonda town and dist - 508001.
....Defendants/Opponents/Respondents.

Where as the above named Disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription U/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series NMLC 31 (67031) Ticket No. 10 which was sanctioned bearing previous sanction order No. NG200220P032 and date on 20.02.2020 to be examined under the provisions of Section 64 of Chit Funds Act 1982.
As on the date of filing disputed Claim is Rs.2,23,780-00
You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Registrar Office Municipal Complex Nalgonda Town and District. In person duly on Dt. 30-10-2024, At 11.00 A.M., in the show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT. DISTRICT REGISTRAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA
FILE No. A.A/CF/No./MNL/NLG: 104 OF 2024

BETWEEN:
M/s. SHRIRAM CHITS (INDIA) PVT LTD, Nalgonda Branch, Represented by its Jr.Manager (Legal),M.Nagi Reddy S/o. M.Srinivasa Reddy, Age about 38 years, R/o. Nalgonda Town and District. ......DISPUTANT

AND

1) Kundarapu Srinivas Reddy, S/o. kundarapu Ram Reddy, DOB: 16-06-1997, Occ: Business, O/o: Sai Krishna Residancy, Nalgonda town and dist, R/o. H.No: 6-1-280/1, Andal street, Ramgiri, Nalgonda town and Dist - 508001.
2) Katta Jithender Reddy, S/o. Papi Reddy, DOB: 02-07-1971, Occ: SA (Physics), Emp Id No. 1960763, O/o. MPUPS, Theryala(Vi), Gundala(M), Nalgonda(dist) - 508277, R/o. Flat No. 804, Sai Nilayam, Chanakyapuri Colony, Nagole, Saroornagar, KV.Rangareddy dist - 500035.
3) Banda Venkat Reddy, S/o. Pratap Reddy, DOB: 13-06-1973, Occ: Business, O/o: Apple Computers, Hyderabad Road, Nalgonda town and dist - 508001. R/o. Flat No. 105, Shanmukha Towers, Vidhyuth Nagar, Balaji Colony, Nalgonda - 508001
4)Banda Niranjan Reddy, S/o. Ram Reddy, DOB: 10-06-1986, Occ: Civil Contractor, R/o. Flot No 306, S S Pride Villa, Vidyuth Colony, Nalgonda town and dist - 508001.
....Defendants/Opponents/Respondents.

Where as the above named Disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription U/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series NLC33 (67033) Ticket No. 33 which was sanctioned bearing previous sanction order No. NG070921P122 and date on 07.09.2021 to be examined under the provisions of Section 64 of Chit Funds Act 1982.
As on the date of filing disputed Claim is Rs.4,15,000-00
You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Registrar Office Municipal Complex Nalgonda Town and District. In person duly on Dt. 30-10-2024, At 11.00 A.M., in the show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT. DISTRICT REGISTRAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA
FILE No. A.A/CF/No./MNL/NLG: 101 OF 2024

BETWEEN:
M/s. SHRIRAM CHITS (INDIA) PVT LTD, Nalgonda Branch, Represented by its Jr.Manager (Legal),M.Nagi Reddy S/o. M.Srinivasa Reddy, Age about 38 years, R/o. Nalgonda Town and District. ......DISPUTANT

AND

1) Bongu Chennakeshavulu, S/o. Kashaiah, DOB: 20.05.1984,Occ: Business, O/o: Green Garden A.C Restaurant, H. No: 172/2AA/1, Dindi Road, Devarakonda (Vi & Mandal), Nalgonda Dist. R/o. H.No: 20-445/4/A, Hanuman Nagar, Devarakonda (Vi & Mandal), Nalgonda Dist, PIN - 508248.
2) Naradla Pandu Ranga Reddy, S/o. Papi Reddy, DOB: 14.07.1977, Occ: SGT, O/o: M.B. Primary School, Devarakonda (Vi & Mandal), Nalgonda Dist. R/o. H. No: 19-169, Gandhi Nagar, Devarakonda (Vi & Mandal), Nalgonda Dist, PIN - 508248.
3) Jaheer Mahammad, S/o. Yousufoddin, DOB: 05.06.1980, Occ: Superintendent, Emp ID: 1908544, O/o: Commissioner & Director of School Education, Telangana, Saifabad, Hyderabad - 500004. R/o. Government Quarters, B Block, Flat No - 718, Malakpet, Hyderabad - 500036.
4) Amaragani Abbulu, S/o. Pichaiah, DOB: 10.06.1977,Occ: Business, O/o: M/S. Sri Srinivasa Wines, Dindi Road, Devarakonda (Vi & Mandal), Nalgonda Dist. R/o. H.No: 20-455, Hanuman Nagar, Near Agriculture Market, Devarakonda (Vi & Mandal), Nalgonda Dist, PIN - 508248.
....Defendants/Opponents/Respondents.

Whereas the above named Disputant has made an application for reference of the dispute with regard to non-payment of subscription U/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series NLR-02 (88002) Ticket No. 04 which was sanctioned bearing previous sanction order No.109/2018 and date on 05.05.2018to be examined under the provisions of Section 64 of Chit Funds Act 1982.
As on the date of filing disputed Claim is Rs.27,744-00
You are hereby directed to appear before the Deputy Registrar of Chits/ Arbitrator, Nalgonda District Registrar Office Municipal Complex Nalgonda Town and District. In person duly on Dt. 30-10-2024, At 11.00 A.M., in the show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT. DISTRICT REGISTRAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA
ILE No. A.A/CF/No./MNL/NLG: 93 OF 2024

BETWEEN:
M/s. SHRIRAM CHITS (INDIA) PVT LTD, Nalgonda Branch, Represented by its Jr.Manager (Legal),M.Nagi Reddy S/o. M.Srinivasa Reddy, Age about 38 years, R/o. Nalgonda Town and District. .....DISPUTANT

AND

